TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 180 | ఎడిటర్ : ఎం. రమేష్ | శుక్రవారం, మే 31, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

## కన్యాకుమారి చేరుకున్న ప్రధాని మోడీ

- భగవతి అమ్మన్ ఆలయంలో ప్రత్యేక పూజలు
- వివేకానంద రాక్ మెమోరియల్‌లో ధ్యానం



**కన్యాకుమారి,మే230(పీపుల్స్ మోటివేషన్):**

సార్వత్రిక ఎన్నికల ప్రచారం ముగించుకుని ప్రధాని మోదీ తమిళనాడు లోని కన్యాకుమారి చేరుకున్నారు. అనంతరం ఆయన నేరుగా భగవతి అమ్మన్ దేవాలయానికి వెళ్లారు. అక్కడ ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు తీర్థ ప్రసాదాలతోపాటు శాలువ, అమ్మవారి ఫొటోను ఆలయ పూజారులు అందజేశారు. ఆ తర్వాత స్థానిక వివేకానంద రాక్ వద్దకు చేరుకున్నారు. అక్కడ రామకృష్ణ పరమహంస, శారదాదేవి, స్వామి వివేకానంద చిత్రపటాల వద్ద పూలు ఉంచి నమస్కరించారు. ధ్యాన మండపంలో సాయంత్రం నుంచి జూన్ 1వ తేదీ వరకు ప్రధాని మోదీ 45 గంటల పాటు ధ్యానం చేయనున్నారు. అయితే ఇదే ధ్యాన మండపంలో 131 సంవత్సరాల క్రితం స్వామి వివేకానంద ధ్యానం చేసిన విషయం తెలిసిందే.మరోవైపు సార్వత్రిక ఎన్నికలు మొత్తం ఏడు దశల్లో జరుగుతున్నాయి. చివరి దశ పోలింగ్ జూన్ 1వ తేదీన జరగనుంది. ఆ క్రమంలో మే 30వ తేదీ సాయంత్రంతో.. (మిగతా 2వ పేజీలో..)

## తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

- కెసిఆర్‌కు సిఎం రేవంత్ ఆహ్వానం

**హైదరాబాద్,మే230(పీపుల్స్ మోటివేషన్):**

రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు రావాలని మాజీ సీఎం కేసీఆర్‌కు సీఎం రేవంత్ రెడ్డి గురువారం ఆహ్వాన లేఖ రాశారు. జూన్ 2వ తేదీన ఉదయం 10 గంటలకు రాష్ట్ర ప్రభుత్వం పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల అధికారిక కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా ఆహ్వానిస్తూ కేసీఆర్‌కు రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా లేఖ రాశారు. లేఖను స్వయంగా కేసీఆర్‌కు అందించాలని ప్రభుత్వ సకాహాదారు ప్రోటోకాల్ ఇన్‌చార్జ్, హర్కర వేణుగోపాల్, ప్రోటోకాల్, డైరెక్టర్ అరవింద్ సింగ్‌లకు బాధ్యతలు అప్పగించారు. కేసీఆర్‌ను స్వయంగా కలిసి ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వాన పత్రిక అందించేందుకు కేసీఆర్ సిబ్బందితో అధికారులు చర్చలు జరిపారు. కేసీఆర్ గజ్వేల్ ఫామ్‌హౌస్‌లో ఉన్నారని ఆయన సిబ్బంది తెలిపారు. అక్కడకు వెళ్లి స్వయంగా ఆహ్వాన పత్రిక, లేఖను అందించేందుకు హర్కర వేణుగోపాల్, డైరెక్టర్ అరవింద్ సింగ్ ప్రయత్నిస్తున్నారు.

## కాశ్మీర్‌లో అదుపుతప్పి లోయలోపడ్డ బస్సు

- 21మంది మృతి..పలువురికి గాయాలు

**జమ్ము,మే230(పీపుల్స్ మోటివేషన్):**

జమ్ముకశ్మీర్‌లో గురువారం మధ్యాహ్నం ఘోర ప్రమాదం జరిగింది. జమ్ముపూంచ్ రహదారిపై బస్సు అదుపు తప్పి లోయలో పడిపోవడంతో 21 మంది మృతి చెందారని, 40 మంది గాయపడ్డారని అధికారులు వెల్లడించారు. ' ఉత్తరప్రదేశ్ లోని హత్రాస్ నుంచి ప్రయాణికులతో బయల్దేరిన బస్సు, జమ్ము లోని అఖ్నూర్ ప్రాంతంలో ప్రమాదానికి గురైంది. జమ్ముపూంచ్ రహదారిపై అదుపు తప్పి 150 అడుగుల లోతు లోయలో పడిపోయింది' అని వెల్లడించారు.ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతాయని చెప్పారు. గాయపడిన వారిని అఖ్నూర్ లోని అస్పత్రికి తరలించినట్టు చెప్పారు. ఈ ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ' ఈ ఘటన తీవ్రంగా బాధించింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను ' అని సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ పెట్టారు.

## అగ్నివీర్ పథకం రద్దు చేస్తాం

- యధావిధిగా జవాన్ల నియామకం
- ఒడిషా ప్రచారంలో రాహుల్ వెల్లడి

**భువనేశ్వర్,మే30(పీపుల్స్ మోటివేషన్):**

అగ్నివీర్ పథకంతో జవాన్లను మజ్దూర్‌గా ప్రధాని మోదీ మార్చారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ అన్నారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే.. ఈ అగ్నివీర్ పథకాన్ని రద్దు చేస్తామని, జవాన్లను మళ్లీ సైనికులుగా మారుస్తామని ఆయన హామీ ఇచ్చారు. దాంతో పాటు వ్యవసాయ రుణాలను మాఫీ చేస్తామని పునరుద్ఘాటించారు. పూరీ జగన్నాథుడు మోదీకి భక్తుడని.. ఇటీవల ఓ బీజేపీ నేత ప్రకటించడం రాహుల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలతో ఒడిశా ప్రజలను అవమానించారని మండిపడ్డారు. ఒడిశాలోని భద్రక్ లోక్‌సభ పరిధిలోని సిములియాలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో ఇవాళ రాహుల్ పాల్గొని.. మాట్లాడారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని కాపాడుతామని ఆయన మాటిచ్చారు. ఆహారధాన్యాలపై ఇండియా కూటమి ఎమ్మెస్పీని చట్టబద్ధం చేస్తుందని చెప్పారు. ఒడిశాలో బీజెడీ, బీజేపీ కలిసే పనిచేస్తున్నాయన్న రాహుల్.. కేంద్రం ప్రభుత్వం తనపై 24 పరువు నష్టం, క్రిమినల్ కేసులు పెట్టిందని మండిపడ్డారు. అయినా కాషాయ పార్టీకి వ్యతిరేకంగా పోరాడుతున్నానని చెప్పారు. ఈ రెండు పార్టీలు పేద ప్రజల కోసం పనిచేయట్లేదని.. కేవలం ధనవంతుల కోసమే పనిచేస్తున్నాయని మండిపడ్డారు. ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత.. రైతులు, నిరుద్యోగులు, యువకులు, మహిళల కోసం ప్రత్యేక పథకాలు ప్రవేశపెడతామని రాహుల్ చెప్పారు. ఉపాధి కూలీల రోజు కూలీని రూ.250 నుంచి రూ.400కి పెంచుతామని తెలిపారు.



## రాష్ట్ర గీతంగా జయ జయహే తెలంగాణ గేయం

- రెండు వర్షన్లలో రూపొందించిన కవి అందెశ్రీ
- ఆమోదించిన సిఎం రేవంత్ రెడ్డి
- లోగోపై అసెంబ్లీలో చర్చిస్తామని వెల్లడి
- జూన్2న ఆవిర్భావ వేడుకల్లో ఆవిష్కరణ
- అఖిలపక్షభేటీలో గేయాన్ని ఆలపించిన కీరవాణి బృందం
- గేయం బాగుందని కితాబిచ్చిన నేతలు

6



## ప్రియురాలిని హతమార్చిన ప్రియుడు

**ఏలూరు,మే30(పీపుల్స్ మోటివేషన్):**

ప్రియురాలిని ఓ యువకుడు కత్తితో నరికి దారుణంగా హతమార్చిన ఘటన ఏలూరులో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గురువారం నగరంలోని సత్రంపాడు సాయిబాబా గుడి వద్ద యువతిపై కత్తితో దాడి చేసిన అనంతరం యువకుడు కూడా అదే కత్తితో గొంతు కోసుకుని ఆత్మహత్యాయత్నం చేశాడు. యువతి అక్కడికక్కడే మృతి చెందగా.. యువకుడి పరిస్థితి విషమంగా ఉండటంతో ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.



## పోటీ చేయకుండా మోడీపై అనర్హత వేటు వేయాలి

- దాఖలైన పిటిషన్ కొట్టేసిన ఢిల్లీ హైకోర్టు

**న్యూఢిల్లీ,మే30(పీపుల్స్ మోటివేషన్):**

ప్రస్తుత లోక్‌సభ ఎన్నికలలో పోటీ చేయకుండా ప్రధాని నరేంద్ర మోడీని అనర్హత వేటు వేయాలని కోరుతూ దాఖలైన ఒక పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు గురువారం కొట్టివేసింది. ఇది నిరాధార, నిర్లక్షంతో దాఖలుచేసిన పిటిషన్‌గా కోర్టు అభివర్ణించింది. పిటిషన్‌లో పేర్కొన్న అంశాలు దురుద్దేశంతో కూడుకున్నవని, వీటిని అనుమతించలేమని జస్టిస్ సచిన్ దత్తా పేర్కొన్నారు. తాను పైలట్‌గా పనిచేస్తున్న ఎయిర్ ఇండియా విమానాన్ని 2018లో కూల్చడం ద్వారా దేశ భద్రతను దెబ్బతీయడానికి మోడీ, ఆయన సహచరులు ప్రయత్నించారని కెప్టెన్ దీపక్ కుమార్ తన పిటిషన్‌లో ఆరోపించారు. ఈ పిటిషన్‌ను పూర్తిగా అసంబద్ధమైనదిగా కోర్టు అభిప్రాయపడింది. ప్రధాని మోడీపై నిరాధార ఆరోపణలు చేయడానికే ఈ పిటిషన్ దాఖలు చేశారని న్యాయమూర్తి పేర్కొన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాల అభ్యర్థిత్వాలపై కూడా అనర్హత వేటు వేయాలని పిటిషనర్ కోరారు.

## ముగిసిన లోక్‌సభ ఎన్నికల ప్రచారం

- జూన్ 1న తుదిదశ పోలింగ్..అదేరోజు ఎగ్జిట్ పోల్స్
- ప్రధాన ప్రచారాస్త్రంగా రాజ్యాంగం
- కీలకంగా మారిన రిజర్వేషన్ల అంశం

2

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# ముగిసిన లోక్‌సభ ఎన్నికల ప్రచారం

- జూన్ 1న తుదిదశ పోలింగ్..అదేరోజు ఎగ్జిట్ పోల్స్
- ప్రధాన ప్రచారాస్త్రంగా రాజ్యాంగం
- కీలకంగా మారిన రిజర్వేషన్ల అంశం

**న్యూఢిల్లీ,మే230(పీపుల్స్ మోటివేషన్):**

హోరాహోరీగా సాగిన లోక్ సభ ఎన్నికల ప్రచారం ముగిసింది. జూన్ 1న 8 రాష్ట్రాల్లోని 57 పార్లమెంటరీ నియోజకవర్గాల్లో పోలింగ్ జరగనుంది. చివరి దశ ఎన్నికల్లో మొత్తం 904 మంది పోటీ పడుతున్నారు. గురువారం సాయంత్రం 5 గంటలకు ప్రచారం ముగిసింది. దీంతో లోక్‌సభ ఎన్నికల అంకంలో ప్రచార పర్వానికి తెరపడినట్లయింది. ఈసారి ఎన్నికల్లో రాజ్యాంగం, ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ల రద్దు అంశం కీలకంగా మారింది. రామమందిరం నినాదంతో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన బీజేపీ చివరకు రిజర్వేషన్లు రద్దు చేయం.. రాజ్యాంగాన్ని కాపాడుతామని వివరణ ఇచ్చుకునే దిశగా టర్న్ అయ్యింది. రిజర్వేషన్ల రద్దు అంశాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొట్టమొదట బయటపెట్టారు. అబ్ కీ బార్ చార్ సౌ పార్ అనే నినాదం వెనుక ఉన్న మతలబును, ఆర్ఎస్ఎస్ విధానాన్ని ఆధారాలతో బయటపెట్టడంతో ప్రధాని మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా అంతా రిజర్వేషన్ల అంశమే కేంద్రంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అగ్రనేతలు ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. రాహుల్ గాంధీ రాజ్యాంగం పుస్తకాన్ని వెంట పెట్టుకొని ప్రచారానికి వెళ్లారు. రాజ్యాంగాన్ని పరిరక్షించుకునేందుకు ఇండియా కూటమిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మీడియా, సర్వే సంస్థలు ఎన్నికల వేళ నిర్వహించిన ఎగ్జిట్ పోల్స్ పై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఈసీ ఆంక్షల కారణంగా వాటిని ప్రసారం చేయలేదు. బయట పెట్టలేదు. జూన్ 1వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు తుది విడుత పోలింగ్ కొనసాగనుంది.సాయంత్రం 6.30 తర్వాత ఎగ్జిట్ పోల్స్ కు ఈసీ అనుమతిం చింది. ఆ రోజు మీడియా, సర్వే సంస్థలు ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను వెల్లడించనున్నాయి.

## కన్యాకుమారి చేరుకున్న ప్రధాని మోడీ

▶ (మొదటి పేజీ తరువాయి)



ఎన్నికల ప్రచారం ముగిసింది. అయితే ప్రధాని మోదీ 45 గంటల పాటు ధ్యానం చేయడంపై ప్రతిపక్ష పార్టీలు తీవ్ర విమర్శలు గుప్పించిన సంగతి తెలిసిందే. మోదీ ధ్యానంపై కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్ పార్టీలు వ్యంగ్య బాణాలు సంధించాయి. ఇక సీపీఐ (ఎం) అయితే ఈ ధ్యానం మీడియాలో ప్రసారం చేయవద్దంటూ ఈసీకి లేఖ సైతం రాసింది. కానీ మోదీ అమ్మాన్ దేవాలయంకు వెళ్లడం.. అలాగే వివేకానంద రాక్ సందర్శించడంకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇక 2014లో ప్రతాప్‌గఢ్‌లో, 2019లో కేథార్‌నాథ్‌లో మోదీ.. ఎన్నికల ప్రచారం అనంతరం ధ్యానం చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు కన్యాకుమారిలో మోదీ ధ్యానం సందర్భంగా పోలీసులు పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టారు. అందుకోసం దాదాపు 3 వేల మంది పోలీసులను వినియోగిస్తున్నారు.

## ఏపీఈసెట్-2024 ఫలితాలు విడుదల

**అనంతపురం,మే30(పీపుల్స్ మోటివేషన్):**

ఏపీఈసెట్-2024 ఫలితాలు విడుదలయ్యాయి. అనంతపురం-జేఎన్‌టీయూలో ఈసెట్ ఛైర్మన్ శ్రీనివాసరావు, కన్వీనర్ భానుమూర్తి, అధికారులు ఫలితాలను విడుదల చేశారు. పాలిటెక్నిక్ పూర్తి చేసిన విద్యార్థులు బీటెక్ ద్వితీయ సంవత్సరంలో ప్రవేశానికి మే 8న నిర్వహించిన ఈ పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా 36,369 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఫలితాల్లో 90.41 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు అధికారులు తెలిపారు. బాలురు 89.35 శాతం, బాలికలు 93.34 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు.

## హుండీ లెక్కింపులో బ్యాంక్ అప్రైజర్ చేతివాటం

- వందగ్రాముల బంగారు బిస్కెట్ చోరీ
- గుర్తించి పట్టుకున్న ఇవో..పోలీసులకు అప్పగింత

**కాణిపాకం,మే30(పీపుల్స్ మోటివేషన్):**

చిత్తూరు జిల్లా కాణిపాకం స్వయంభూ శ్రీవరసిద్ధి వినాయక స్వామివారి ఆలయ హుండీల లెక్కింపులో బ్యాంకు అప్రైజర్ చేతివాటం ప్రదర్శించాడు. భక్తులు స్వామివారికి సమర్పించిన బంగారం, వెండి తదితర కానుకలను ఆలయ ఆస్థాన మండపంలో గురువారం లెక్కించారు. ఈ క్రమంలో స్థానిక బ్యాంకుకు చెందిన అప్రైజర్ ప్రకాశ్.. ఈ లెక్కింపులో 100 గ్రాముల బంగారు బిస్కెట్‌ను తన సంచిలో దాచుకున్నాడు. విషయాన్ని గుర్తించిన ఆలయ ఈవో సీసీ కెమెరాలను పరిశీలించి చోరీని ధ్రువీకరించారు. అనంతరం బంగారు బిస్కెట్‌ను స్వాధీనం చేసుకుని అతడిని కాణిపాకం పోలీసులకు అప్పగించారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## కారులో తరలిస్తున్న బంగారం పట్టివేత


- టోల్‌ప్లాజాల వద్ద చెక్ చేసి పట్టుకున్న పోలీసులు

**నెల్లూరు,మే30(పీపుల్స్ మోటివేషన్):**

ఏపీలో రెండు వేర్వేరు చోట్ల అక్రమంగా తరలిస్తున్న బంగారాన్ని పోలీసులు పట్టుకున్నారు. నెల్లూరు జిల్లా కావలి, ప్రకాశం జిల్లా టంగుటూరులో స్వాధీనం చేసుకున్నారు.కావలి సమీపంలోని గౌరవరం టోల్‌ప్లాజా వద్ద పోలీసులు తనిఖీలు చేపట్టారు. మిర్యాలగూడ నుంచి చెన్నై వైపు వెళ్తున్న కొందరు వ్యాపారుల వద్ద 1497 గ్రాముల బంగారంతో పాటు రూ.1.61కోట్ల నగదును పట్టుకున్నట్లు కావలి రూరల్ సీఐ కావేటి శ్రీనివాస్ తెలిపారు. వ్యాపారులను పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. మరోవైపు ప్రకాశం జిల్లాలో అక్రమంగా కారులో తరలిస్తున్న బంగారాన్ని పోలీసులు పట్టుకున్నారు. 16వ నంబరు జాతీయ రహదారిపై టంగుటూరు టోల్‌ప్లాజా వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో ఎలాంటి అనుమతులు లేకుండా చెన్నై ఎయిర్‌పోర్టు నుంచి కారులో తరలిస్తున్న సుమారు 1200 గ్రాముల బంగారాన్ని గుర్తించారు. బంగారాన్ని స్వాధీనం చేసుకుని ఓ వ్యక్తితో పాటు మహిళను టంగుటూరు పోలీసుస్టేషన్‌కు తరలించారు.

## ఎన్నికల ప్రచారంలో మోడీ అనేక ఉల్లంఘనలు

- 421సార్లు మతపరమైన, విభజనవాద వ్యాఖ్యలు
- ధ్యానం చేస్తే జ్ఞానం రాదంటూ ఎద్దేవా
- జూన్ 4న ప్రత్యామ్నాయ ప్రభుత్వానికి తీర్పు
- మీడియా సమావేశంలో మల్లికార్జున ఖర్గే



**న్యూఢిల్లీ,మే30(పీపుల్స్ మోటివేషన్):**

ప్రధాని నరేంద్ర మోదీ తన ప్రసంగాల్లో 421 సార్లు మతపర, విభజనవాద వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. కులమతాల ఆధారంగా ఓట్లు అభ్యర్థించకూడదని ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ.. వాటిని ఉల్లంఘించారన్నారు. అయినా ఇసి ఎలాంటి చర్యలు తీసుకోలదేన్నారు. తాము కొన్ని సందర్భాల్లో ఫిర్యాదు చేశామని అన్నారు. లోక్‌సభ ఎన్నికల తుదిదశ ప్రచారానికి చివరిరోజైన గురువారం ఆయన దిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. జూన్ 4న ప్రత్యామ్నాయ సర్కారు ఏర్పడేలా ప్రజలు తీర్పు ఇస్తారన్న నమ్మకం ఉందని చెప్పారు. గత 15 రోజుల్లో మోదీ తన ప్రసంగాల్లో 232 సార్లు కాంగ్రెస్ పేరును ప్రస్తావించారు. 758 సార్లు సొంత పేరునే తలుచుకున్నారు. నిరుద్యోగ సమస్య గురించి మాత్రం ఒక్కసారి కూడా మాట్లాడలేదని ప్రధాని ప్రచార తీరును ఖర్గే ఎండగట్టారు. స్పష్టమైన ఆధిక్యంతో 'ఇండియా' కూటమి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తంచేస్తూ.. దేశానికి సమ్మిళిత, జాతీయవాద ప్రభుత్వాన్ని అందిస్తామన్నారు. ప్రస్తుత ప్రభుత్వానికి మరోసారి అవకాశమిస్తే ప్రజాస్వామ్యాన్ని అంతం చేయడం ఖాయమనే అభిప్రాయం ప్రజల్లోనూ వ్యక్తమవుతోందన్నారు. గాంధీపై సినిమా తీసేవరకు ఆయన గురించి ప్రపంచానికి పెద్దగా తెలియదంటూ మోదీ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదమని ఖర్గే కొట్టిపారేశారు. గాంధీ గురించి బహుశా ఆయన చదివి ఉండకపోవచ్చు. కానీ, మహాత్ముడు ప్రపంచవ్యాప్తంగా తెలుసు. ఐరాస సహా వివిధ ప్రదేశాల్లో బాపూజీ విగ్రహాలు ఉన్నాయి. ఒకవేళ మోదీకి గాంధీ గురించి తెలియకపోతే.. రాజ్యాంగం గురించి కూడా పెద్దగా తెలియనట్లే. జూన్ 4 తర్వాత ఎలాగో చాలా ఖాళీ సమయం దొరుకుతుంది. అప్పుడు గాంధీ ఆత్మకథ చదివి, ఆయన గురించి తెలుసుకోవాలని ఎద్దేవా చేశారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి చివరి రోజున కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ప్రధాని మోదీపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గాంధీజీపై ప్రధాని చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. మహాత్మాగాంధీ గురించి సినిమా చూసిన తర్వాత చాలామంది తెలుసుకున్నారని మోదీ చేసిన వ్యాఖ్యలపై ఖర్గే స్పందిస్తూ.. ప్రధానమంత్రి చదువుకుని ఉంటే ఇలాంటి మాటలు చెప్పువారుకాదన్నారు. ఆయన ప్రకటన ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. గాంధీ గురించి ప్రధానికి తెలియకపోతే రాజ్యాంగం గురించి కూడా తెలియదని అన్నారు. జూన్ 4 తర్వాత మోదీకి ఖాళీ సమయం దొరికితే గాంధీ ఆత్మకథ, సత్యంతో నా అనుభవాలు పుస్తకాలను తప్పక చదవాలన్నారు. ఇకపోతే ప్రధాని మోదీ రాజకీయాలు ద్వేషంతో నిండిపోయాయని ఖర్గే విమర్శించారు. ఈ ఎన్నికలు చిరకాలం గుర్తుండిపోతాయని ఖర్గే పేర్కొన్నారు. దేశంలోని ప్రతి పౌరుడు కుల, మతాలకు అతీతంగా ఏకతాటిపైకి వచ్చి ఓట్లు వేశారన్నారు. మోదీ మాయమాటలను దేశ ప్రజలు నమ్మలేదన్నారు. జూన్4 తర్వాత కేంద్రంలో ఇండియా కూటమి ప్రభుత్వం రాబోతుందని ఖర్గే తెలిపారు. కన్యాకుమారిలో ప్రధాని మోదీ ధ్యానం చేయడానికి వెళ్లడంపై ఖర్గే ఘాటుగా స్పందించారు. వివేకానంద కేంద్రంలో ధ్యానం చేయడం వల్లనో, గంగలో స్నానం చేయడం వల్లనో విజ్ఞానం లభించదని,చదువుకోవడం ద్వారా జ్ఞానం లభిస్తుందన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను మతంతో ముడిపెట్టి బీజేపీ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను ఉల్లంఘించిందని ఖర్గే పేర్కొన్నారు. ఎన్నికలకు ముందే కాంగ్రెస్ బ్యాంకు ఖాతాలను స్తంభింప చేశారన్నారు. మోదీ ప్రభుత్వం నియంతృత్వం వైపు వెళుతోందని, ఈ ప్రభుత్వం రాజ్యాంగంపై దాడి చేస్తుందని ఖర్గే విమర్శించారు.

## కరెంట్ తీగ తగిలి రైతు మృతి

**జోగులాంబ గద్వాల,మే30(పీపుల్స్ మోటివేషన్):**

విద్యుదాఘాతంతో ఓ రైతు మృతి చెందాడు. ఈ సంఘటన జోగులాంబ గద్వాల జిల్లాలో చోటు చేసుకున్నది. స్థానికుల కథనం మేరకు.. ఉండవెల్లి మండలం మారమునగాల-2కు చెందిన ఒనూరు బాషా (45) గురువారం కౌలు పొలం దున్నేందుకు తన కొడుకు షేక్షావలీ, ట్రాక్టర్ డ్రైవర్ రాజుతో కలిసి వెళ్లాడు. దుక్కి దున్నే క్రమంలో వేలాడుతున్న విద్యుత్ తీగలు ట్రాక్టర్‌కు తగిలే అవకాశం ఉండంతో కట్టె సాయంతో వైర్లను పైకిలేపాడు. అదే సమయంలో త్రీఫేస్‌లోని ఒక తీగ తెగి బాషా చేతిపై పడడంతో షాక్‌కు గురయ్యాడు. కుటుంబసభ్యులు వెంటనే అతన్ని కర్నూలు దవాఖానకు తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. బాషా మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

## దశాబ్దాల తరవాత పూర్తి మెజార్టీ ప్రభుత్వం

- ఆధ్యాత్మిక గురువు రవిదాస్ తనకు ప్రేరణ
- పంజాబ్ హోషియార్‌పూర్ ప్రచారంలో ప్రధాని మోడీ

**చండీఘడ్,మే30(పీపుల్స్ మోటివేషన్):**



దశాబ్దాల తర్వాత కేంద్రంలో పూర్తి మెజారిటీతో ప్రభుత్వం ఏర్పాటుకు సమయం ఆసన్నమైందని ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించారు. ఆధ్యాత్మిక గురువు రవిదాస్‌ను స్మరిస్తూ పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేయడానికి తనకు ఆయనే స్ఫూర్తిదాయకుడని మోడీ తెలిపారు. ఏడు దశల ఎన్నికల ప్రచారం ముగింపు రోజున ఒక ఎన్నికల ప్రచార సభలో ప్రధాని ప్రసంగిస్తూ గడచిన పదేళ్లలో దేశం ఎవరూ ఊహించనంత అభివృద్ధిని సాధించిందని తెలిపారు. పేదల సంక్షేమమే తన ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యతగా ఆయన ప్రకటించారు. ఇదే తాను గురు రవిదాస్ నుంచి పొందిన అతి గొప్ప స్ఫూర్తని ఆయన చెప్పారు. జలంధర్, హోషియార్‌పూర్ ప్రజలకు ఉపయోగపడే ఆదంపూర్ విమానాశ్రయానికి గురు రవిదాస్ పేరు పెట్టాలన్నదే తన ఆకాంక్షని ఆయన చెప్పారు. ప్రస్తుత లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి ఇదే తన చివరి ప్రచార సభని మోడీ తెలియచేస్తూ హోషియార్‌పూర్‌ను చిన్న కాశీగా పిలుస్తారని, ఇది గురు రవిదాస్ తపోభూమి అని చెప్పారు. వారణాసి నుంచి తాను ఎంపీగా ఉన్నానని, గురు రవిదాస్ ఇక్కడ జన్మించారని, అందువల్ల ఈ పుణ్యభూమి తన ఎన్నికల ప్రచారాన్ని ముగించడం గర్వకారణమని ఆయన తెలిపారు.కాంగ్రెస్, ఇండియా కూటమిపై ఆరోపణలు గుప్పిస్తూ సర్జికల్ స్ట్రైక్‌కు వారు సాక్ష్యాలు అడిగారని, సైన్యం గ9ఉరించి వారు ఏనాడూ ఆలోచించలేదని అన్నారు. ఆ పార్టీలు అధికాంలో ఉండగా ప్రభుత్వ ఖజానాను ఖాళీ చేశాయని ఆయన విమర్శించారు. అవినీతిలో కాంగ్రెస్ డబుల్ పిహెచ్‌డి చేసిందని ఆయన ఆరోపించారు. పంజాబ్‌లో అధికారంలో ఉన్న ఆప్‌పై కూడా ఆయన ధ్వజమెత్తారు. పరిశ్రమలు, వ్యవసాయాన్ని ఆ పార్టీ నాశనం చేసిందని ఆయన ఆరోపించారు. వికసిత్ భారత్ స్వప్నం కోసం ప్రతి భారతీయుడు కట్టుబడి ఉన్నారని, ప్రజలు తనకు ఆశీస్సులు అందచేస్తున్నారని ప్రధాని తెలిపారు. జూన్ 1న పంజాబ్‌లోని 13 లోక్‌సభ స్థానాలకు ఏడవ దశ ఎన్నికలలో పోలింగ్ జరగనున్నది.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
శుక్రవారం । మే । 31 । 2024



# పి. కోటకొండలో ప్రభుత్వ స్థలాన్ని కాపాడండి





- విఆర్ఓకు వినతిపత్రం ఇచ్చిన కేబీ నర్సి..

**దేవనకొండ, మే 30 (పీపుల్స్ మోటివేషన్):-**

దేవనకొండ మండలం పి కోటకొండ గ్రామంలో ప్రభుత్వ భవనాలకు కేటాయించిన స్థలాలలో ఒక వ్యక్తి ఇంటి నిర్మాణం చేపట్టడం న్యాయం కాదని అదే గ్రామానికి చెందిన కేబి నర్సి స్థానిక విఆర్ఓ కి బుధవారం వినతి పత్రం ఇచ్చారు. కె.వి నర్సి మాట్లాడుతూ.. ఈ స్థలాలలో ఇప్పటికే సచివాలయం, హెల్త్ క్లినిక్, రైతు భరోసా, డైరీ ఫామ్, గ్రంథాలయాలు ఉన్నాయి వీటికి రాకపోకలకు మధ్యల ఖాళీ స్థలం కూడా ఉంది. ఈ ఖాళీ స్థలం ను ఒక వ్యక్తి కబ్జా చేసి ఆ స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టుతున్నారు. ప్రభుత్వ భవనాలకు కేటాయించిన ఈ ఖాళీ స్థలాన్ని రత్నమయ్య అనే వ్యక్తి మరొకరికి ఏ విధంగా అమ్మేడో అర్థం కావట్లేదు అన్నారు. ప్రభుత్వ భవనాలకు కేటాయించిన స్థలాలను ఇలా అక్రమా నాణలకు గురైతే అధికారులు మాత్రం చూసి చూడనట్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడం న్యాయం కాదని అన్నారు. ఆ స్థలంలో చేపట్టిన ఇంటి నిర్మాణం పనులు తక్షణమే నిలిపివేయాలని కె.బి నర్సి మరియు కొందరు గ్రామ ప్రజలు అధికారులను కోరారు. కేవలం ఆ స్థలాల్లో ప్రభుత్వాలకు సంబంధించిన భవనాలకు మాత్రమే కేటాయించాలన్నారు. లేనియెడల గ్రామంలో ఉన్న ప్రజలందరినీ సమీకరించి కర్నూల్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాకు దిగుతామన్నారు.

# గ్రామదేవత వార్షికోత్సవ పూజా కార్యక్రమానికి 25000 రూపాయలు ఆర్థిక సహాయం ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి






**ఆలూరు/ చిప్పగిరి, మే 30 (పీపుల్స్ మోటివేషన్):-**

గురువారం ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి మండలం తిమ్మాపురం గ్రామంలో జరిగిన గ్రామదేవతల వార్షికోత్సవ పూజ కార్యక్రమం సందర్భంగా ఆ గ్రామస్తులు చెక్కభజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది చెక్కభజన కార్యక్రమం నికి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విరూపాక్షి 25000 ఇవ్వడం జరిగింది గ్రామాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టడం వల్ల పిల్లల్లో ఉత్సాహం ఉత్తేజం అధికమై భావితరాలకు మార్గదర్శకాలు అవుతారని సాంస్కృతిక సాంప్రదాయాలు కనుమరుగవ కూడదని కళాకారులుకు . తిమ్మాపురం వైఎస్ఆర్సిపి నాయకుడు హేమంత్ గ్రామ సర్పంచ్ నాగేంద్ర.అదేవిధంగా మండల నాయకులు చేతుల మీదుగా25000 రూపాయలు అంది ఇవ్వడం జరిగింది కళాకారులు కూడా ఈ ఆర్థిక సహాయం ఎంతో గాను ఉపయోగపడుతుందని వాళ్ల కుటుంబం జీవనాధారానికి ఉపయోగపడుతుందని తెలియజేశారు.

# అంగరంగ వైభవంగా ఆదోని శ్రీ శ్రీ తిక్క లక్ష్మ మ్మ అవ్వ 92వ జాతర






**ఆదోని, మే 30 (పీపుల్స్ మోటివేషన్):-**

అశేష జనవాహిని మధ్య ఆదోని శ్రీ శ్రీ తిక్క లక్ష్మ మ్మ అవ్వ 92వ జాతరలో యెట్టు వై చూసిన జన సంద్రం కొలిచే వారికి కొంగు బంగారం భక్తుల పాలిట బంగారు తల్లి, ఆదోని వాసుల ఆరాధ్య దేవత నిత్యం పూజలు అందుకుంటూ పిల్ల పాపలతో చల్లగా చూడు అని అంటారు పట్టణ గ్రామీణ వివిధ ప్రాంతాల నుండి అనేక మంది భక్తులు అధిక సంఖ్యలో ప్రజలు జాతరకు హాజరయ్యారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు గాలాటలు జరగకుండా పోలీస్ అధికారులు తగు జాగ్రతతలు చేపట్టారు. ఈ జాతరలో. వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సాయిప్రసాద్ రెడ్డి టీడీపీ, బీజేపీ జనసేన ఉమ్మడి అభ్యర్థి పార్థ సారధి వాల్మీకి, ఆదోని సబ్ కలెక్టర్, ఆదోని డీఎస్పీ పోలీస్ అధికారులు పాల్గన్నారు.

# నష్టపోయిన ప్రతి రైతుకు పెండింగ్‌లో ఉన్న నష్ట పరిహారమందేలా చర్యలు చేపట్టాలి

- తప్పుల సవరణ వేగవంతం చేసి రైతుల అకౌంట్లో నిధులు జమ చేయాలి



**దేవనకొండ, మే 30 (పీపుల్స్ మోటివేషన్):-**

గత ఖరీఫ్ సీజన్లో పంట దెబ్బతిన్న అర్హులైన ప్రతి రైతుకు పూర్తిస్థాయిలో పంట నష్టపరిహారం నిధులు అందేలా చర్యలు చేపట్టాలని సిపిఐ మండలం ప్రధాన కార్యదర్శి ఎం. నరసారావు, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి వి. రాజశేఖర్, ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి ఎం. వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం నందు ఎంపీపీ మరియు వ్యవసాయ శాఖ అధికారి గారికి రైతులతో కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....గత ఏడాది ఖరీఫ్ సీజన్లో తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా ఏర్పడిన కరువు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాలుగా ప్రకటించి ప్రస్తుతం పంట నష్టపరిహారం నిధులు సంబంధిత రైతుల ఖాతాలో జమ చేయడం జరిగినది. అలాగే చాలామంది రైతులకు సంబంధించి తప్పుల కారణంగా మరియు కొన్ని కారణాల రీత్యా పంట నష్టపరిహారం రైతులకు చేరలేదు. కావున నేడు జరగబోయే మండల సర్వసభ్య సమావేశంలో రైతు సమస్యలపై చర్చించి ఎవరైతే పంట నష్టపరిహారం అందని రైతులు ఉన్నారో వారందరి వివరాలు సేకరించి, తప్పుల సవరణ చేసి ప్రభుత్వానికి నివేదించి త్వరితగతిన అర్హులైన ప్రతి రైతు ఖాతాలకు పంట నష్టపరిహారం జమ అయ్యే విధంగా తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వీరాంజనేయులు, శ్రీనివాసులు, కోదండ, నరసన్న, రామాంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు రక్షణ సీఐటీయూ




**దేవనకొండ, మే 30 (పీపుల్స్ మోటివేషన్):-**

సంపద సృష్టిలో కీలకపాత్ర పోసిస్తున్న కార్మికులకు, కార్మికుల హక్కులకు వారి ప్రయోజనాలకు అండగా సిఐటియు నిలుస్తుందని సిఐటియు మండల కార్యదర్శి అశోక్ పేర్కొన్నారు...గురువారం నాడు సిఐటియు 54వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని దేవనకొండ లో సిఐటియు కార్యాలయం దగ్గర మరియు తెర్నేకల్ గ్రామంలో %ఎ% హమాలి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అరుణ పతాకాల ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ 1970 మే 30 న భారతదేశ కార్మికోద్యంలో కీలకమైన మలుపు జరిగిందని కలకత్తా నగరంలో అదే రోజున కామ్రేడ్ జ్యోతి బసు,నండూరి ప్రసాదరావు వంటి మహా ఉద్దండల ఆధ్వర్యంలో సిఐటియు ఆర్భవించిందని అనతి కాలంలోనే దేశవ్యాప్తంగా విస్తరించి కార్మిక ఉద్యమంలోనూ అదేవిధంగా కార్మికుల హక్కుల పరిరక్షణలోనూ, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ, ప్రైవేటీకరణ వ్యతిరేకంగా నిలబడి ఉద్యమించిందని రాబోయే రోజుల్లో కార్మిక వర్గ రాజ్య స్థాపన లక్ష్యంగా సిఐటియు కార్యకర్తలు కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో దేవనకొండ ,తెర్నేకల్ సిఐటియు నాయకులు నాగరాజు, రవీంద్రబాబు, ఏలియా, సుధాకర్ ,రంగన్న ,బండ్లయ్య మహేష్, రాముడు, ప్రజా సంఘాల నాయకులు మహబూబ్ బాషా, గాజుల శ్రీనివాసులు, లక్ష్మిరెడ్డి, కెపి రాముడు తదితరులు పాల్గొన్నారు.

# నీకేమీ కాదులే నేనున్నా..

- గాయంతో ఆసుపత్రిలో చేరిన సీనియర్ వైసీపీ నాయకులకు భరోసా ఇచ్చిన విరుపాక్షి




**ఆలూరు, మే 29 (పీపుల్స్ మోటివేషన్):-**

గురువారం ఆలూరు నియోజకవర్గం ఆలూరు మండలం హత్తి బెల్గల్ గ్రామంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు మాజీ సొసైటీ చైర్మన్ చిన్న దాదావలి పొలంలో సేద్యం చేస్తుండగా ట్రాక్టర్ బ్రేక్ ఫెయిల్ అయి బోల్తా పడడం జరిగింది ఆ విషయం తెలుసుకున్న వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్న దాదావళిని పరామర్శించి వివరాలు తెలుసుకోని ఓదార్చడం జరిగింది నీకేమీ కాదులే నేనున్నాను అని భరోసా ఇవ్వడం జరిగింది అదేవిధంగా .ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# విత్తన కంపెనీలు సక్రమంగా పనిచేయాలి

- అవసరమైన విత్తనాలను జిల్లాలకు సరఫరా చేయాలి
- యూనివర్సిటీ పరిశోధనల ప్రకారం విత్తనాల సరఫరా
- అధికారులతో సమీక్షించిన మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

హైదరాబాద్,మే30(పీపుల్స్ మోటివేషన్) :

విత్తన కంపెనీలు ప్రణాళిక ప్రకారం ప్రత్తి విత్తన ప్యాకెట్లను జూన్ 5లోగా జిల్లాలకు చేర్చాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. అదేవిధంగా కొన్ని జిల్లాల్లో ముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లాలో ఒక కంపెనీకి చెందిన ఒకే రకమైన విత్తనాలనే రైతులు కోరుతున్నారని తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. అలా కాకుండా యూనివర్సిటీ పరిశోధనల ప్రకారం మార్కెట్లో లభ్యమవుతున్న అన్ని విత్తన హైబ్రిడ్ల దిగుబడి ఒక్కటేనని ఈ విషయాన్ని రైతులందరికీ సంబంధిత కంపెనీలు తెలియజేయాలని సూచించారు. ప్రతిరోజు జిల్లావారి, కంపెనీవారిగా ప్రత్తివిత్తన ప్యాకెట్ల పంపిణీ, కొనుగోలు వివరాలను పరిశీలిస్తామని చెప్పారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో ప్రత్తి మరియు పచ్చిరొట్ట విత్తనాలు అవసరం మేరకు ఉన్నాయని తెలిపారు. రైతుల అవసరం మేరకు విత్తనాలను ప్రభుత్వ ఆమోదిత దుకాణాల నుంచి కొనాలని సూచించారు. రైతులు విత్తనాలకు సంబంధించి ప్రతి కొనుగోలు బిల్లులను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. పత్తి, పచ్చిరొట్ట లభ్యత, విత్తనాల పంపిణీపై రాష్ట్రస్థాయి అధికారులతో వ్యవసాశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం సమీక్ష నిర్వహించారు. నకిలీవిత్తనాల విక్రేతలపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లు, పోలీసులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలకు వచ్చిన విత్తనాల సరఫరాలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్లు, అధికారులకు ఆదేశించారు. సీడ్ కంపెనీ ప్రతినిధులతో మంత్రి తుమ్మల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలను తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ... జిల్లాల వారిగా నేటికి 68,16,967 వివిధ కంపెనీల ప్రత్తివిత్తన ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మిగతా ప్యాకెట్లు కూడా జూన్ 5వ తేదీలోగా జిల్లాలకు చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ఇప్పటికే అన్ని జిల్లాల్లో రైతుల అవసరం మేరకు ప్రత్తి, జీలుగ విత్తనాలు పంపిణీ చేసినట్లు వివరించారు. విత్తనాలను జిల్లా కలెక్టర్లు రైతులకు సక్రమంగా చేరేలా అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా ఎక్కడైనా రైతులు విత్తనాలు కొనుగోలు చేయడానికి భారీ సంఖ్యలో వస్తే కౌంటరులు ఎక్కువ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇకనుంచి జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులు ప్రతినిత్యం పర్యటిస్తూ విత్తనాల విక్రయ కేంద్రాలు, జీలుగ, జనుము సరఫరా చేసే కేంద్రాల్లో తనిఖీలు చేయాలని ఆదేశించారు. రైతులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో గతవారంలో కురిసిన వర్షాలకు రైతులు దుక్కులు చేసుకొని సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

# విత్తనాలు అడిగితే లాఠీఛార్జ

- ఇదేనా కాంగ్రెస్ రైతు ప్రభుత్వం
- మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే జోగురామన్న

హైదరాబాద్,మే30(పీపుల్స్ మోటివేషన్):


రైతుల సమస్యల పక్కన పెట్టి కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి కుట్ర పన్నుతున్నారని మాజీ మంత్రి జోగు రామన్న ఆరోపించారు. పత్తివిత్తనాల కోసం రైతులు రోడ్డెక్కుతున్నా పట్టింపు లేకుండా పోయిందన్నారు. గురువారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ..దిలాబాద్ లో అడిగిన పత్తి విత్తనాలను ఇవ్వకుండ రైతులపై లాఠీ ఛార్జ్ చేశారని మండిపడ్డారు. రైతులకు విత్తనాలను అందుబాటులో ఉంచాలని, లేకుంటే రైతులతో కలసి ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. రైతుల సమస్యల పక్కన పెట్టి తెలంగాణ రాజ ముద్రను మార్చే పనిలో సీఎం రేవంత్ రెడ్డి బిజీగా ఉన్నాడని, ఉప ముఖ్యమంత్రి వేరే రాష్టాల్లో ప్రచారం చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. కొత్త మద్యం టెండర్ల విషయం తనకు మద్యం మంత్రి జూపల్లి కృష్ణారావు అంటున్నాడన్నారు. ట్యాక్స్ ల పేరుతో వసూల్ చేసిన డబ్బులను ఢిల్లీకి పంపిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ వచ్చాక రైతుల పరిస్థితి ఆగమైందని, చెప్పులు, బట్టలు లైన్ లో పెట్టాల్సిన పరిస్థితి వచ్చిందన ఆవేదన వ్యక్తం చేశారు. పంట పొలాలు ఎండిపోయి 250 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని చెప్పారు. రైతు భరోసా ఎప్పటి వరకు ఇస్తారో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పాలని ఆయన డిమాండ్? చేశారు.

# భర్తను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న మిస్ వైజాగ్

విశాఖపట్టణం,మే30(పీపుల్స్ మోటివేషన్):

విడాకులు ఇవ్వకుండా తన భర్త మరో మహిళను వివాహం చేసుకున్నారని ఆరోపిస్తూ మిస్ వైజాగ్ నక్షత్ర ఆందోళనకు దిగారు. ఘటన విశాఖలో కలకలం రేపింది. గతంలో మిస్ వైజాగ్ టైటిల్ గెలుచుకున్న నక్షత్ర 2017లో తేజ అనే వ్యక్తిని ప్రేమ వివాహం చేసుకున్నారు. ఇద్దరి మధ్య విభేదాలు తలెత్తడంతో తేజ మరో మహిళతో వేరు కాపురం పెట్టారని నక్షత్ర ఆరోపిస్తోంది. ఈ విషయంపై దంపతుల మధ్య తరచూ గొడవలు జరిగేవి. ఈ క్రమంలో తన భర్త ఆ మహిళతో కలిసి ఉండగా నక్షత్ర మీడియా ప్రతినిధులతో వెళ్లి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ నేపథ్యంలో తేజ, నక్షత్ర మధ్య చిన్నపాటి ఘర్షణ చోటు చేసుకుంది. షూటింగ్ ఆఫీసు వద్దకు వచ్చి నక్షత్ర గొడవ చేయడంతో పోలీసులు ఆమెకు సర్దిచెప్పి అక్కడి నుంచి తీసుకెళ్లారు. ఇదిలా ఉండగా.. నక్షత్ర తనపై తప్పుడు కేసులు పెట్టిందని తేజ ఆరోపిస్తున్నారు.

# పి కోటకొండలో ప్రభుత్వ స్థలంలో చేపట్టే ఇంటి నిర్మాణం నిలుపుదల చేయండి





- తహసిల్దార్ ఈశ్వరయ్య శెట్టి

దేవనకొండ, మే 30 (పీపుల్స్ మోటివేషన్):-

దేవనకొండ మండలం పి కోటకొండ గ్రామంలో ప్రభుత్వ భవనాలకు కేటాయించిన స్థలాలలో ఇంటి నిర్మాణం చేపట్టడం న్యాయం కాదని గ్రామ ప్రజలు అన్నారు. ఈ స్థలాలలో ఇప్పటికే సచివాలయం, హెల్త్ క్లినిక్, రైతు భరోసా, డైరీ ఫామ్, గ్రంథాలయాలు ప్రభుత్వం ప్రజల అవసరాల గురించి ఎంతో ఖర్చు పెట్టి భవనాలు నిర్మించింది. ఈ ప్రభుత్వ భవనాలకు రాకపోకలకు ఖాళీ స్థలం ఉంది. ఈ ఖాళీ స్థలం లో ఒకరు ఇంటి నిర్మాణం చేపట్టుతున్నారు. ఇలా నిర్మాణం చేపట్టితే రాకపోకలకు చాలా ఇబ్బంది కలిగే పరిస్థితి ఉంది. ఈ స్థలం ఆ గ్రామానికి చెందిన వ్యక్తి ప్రభుత్వ భవనాల కోసం దానం ఇచ్చారు. దానం చేసిన వ్యక్తి మరొకరికి అమ్మడం సరైన పద్ధతి కాదు అని గ్రామ ప్రజలు మాట్లాడుకుంటున్నారు.ఆ స్థలాల్లో ప్రభుత్వాలకు సంబంధించిన భవనాలకు మాత్రమే కేటాయించాలన్నారు.

**తహసిల్దార్ ఈశ్వరయ్య శెట్టి వివరణ..**

అక్రమ కట్టడాలపై తహసిల్దార్ ను గురువారం వివరణ అడగగా ప్రభుత్వ భవనాలకు రాకపోకలకు ఇబ్బంది కలిగించే విధంగా నిర్మాణం చేపట్టే వారిపై విచారించి చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా ఇంటి నిర్మాణం నిలిపివేయాలని ఆ గ్రామ వీఆర్ఓకి పంచాయతీ కార్యదర్శి ఆదేశాలు ఇచ్చామన్నారు.

# అక్షరాలతో లక్షల వ్యాపారం చేస్తున్న నారాయణ విద్యాసంస్థలు







- ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, ఏఐఎస్ఎ
- నారాయణ పాఠశాల ముందు ధర్నా

కర్నూలు, మే 29 (పీపుల్స్ మోటివేషన్):-

ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అడ్మిషన్ చేస్తున్న నారాయణ పాఠశాలను సీజ్ చేయాలని,ఏఐఎస్ఎ రాష్ట్ర కార్యదర్శి ఏ.నాగరాజు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు రమణ డిమాండ్ చేశారు. కర్నూల్ నగరంలో గాయత్రి స్టేట్ లో ఉన్న నారాయణ స్కూల్ నందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎ రాష్ట్ర కార్యదర్శి ఏ.నాగరాజు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు రమణ మాట్లాడుతూ కర్నూల్ నగరంలో జోహాలాపురం నందు ప్రభుత్వ గుర్తింపు లేకుండా, బిల్డింగ్ నిర్మాణం కాకుండా అక్రమంగా అడ్మిషన్ లు చేస్తున్న నారాయణ పాఠశాలను తక్షణమే సీజ్ చేయాలని అన్నారు. విద్యా అకాడమిక్ ఇయర్ ప్రారంభం కాకపోయినా అక్రమంగా అడ్మిషన్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నారాయణ పాఠశాలలో టెక్నో, ఈ టెక్నో ఒలంపియాడ్, సిఓ, కోర్సులపేరుతో అక్రమంగా అడ్మిషన్ చేస్తూ వేలకు వేలు ఫీజులు వసూలు చేసుకుంటున్నారని అన్నారు. కొత్త కొత్త పేర్లతో కొత్త కొత్త కోర్సులతో అడ్మిషన్ చేసుకుంటే వారిపైన జరిమానా విధించాలని విద్యాశాఖ అధికారులు జీవోలు అమలు చేస్తున్న కానీ కర్నూలు నగరంలో నారాయణ పాఠశాల ప్రభుత్వ జీవోలను, విద్య అధికారులను లెక్కచేయకుండా బహిరంగంగా ఫ్లెక్సీల రూపంలో కరపత్రాల రూపంలో కొత్త కొత్త కోర్సులపేరుతో అడ్మిషన్ చేసుకుంటున్నారని అన్నారు. తక్షణమే ప్రభుత్వ జీవో నెంబర్ 48 ప్రకారం పాఠశాలపై జరమాన విధించి సీజ్ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అదేవిధంగా అక్రమంగా పాఠశాలలో పుస్తకాలు, దుస్తులు లను బహిరంగంగా సరుకుల్లాగా అమ్ముతున్నారని అన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న నారాయణ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కోశాధికారి అశోక్, పీ డీ ఎస్ యూ నగర అధ్యక్షుడు దామోదర్,నగర నాయకులు నవనీత్, వర్ధన్, ఏఐఎస్ఎ నగర కార్యదర్శి నాని తదితరులు పాల్గొన్నారు.



# కొండగట్టులో హనుమాన్ జయంతి వేడుకలు

కొండగట్టు,మే30(పీపుల్స్ మోటివేషన్):

రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. జూన్ 1 వరకు వేడుకలు కొనసాగనున్నాయి. ఉత్సవాల నేపథ్యంలో దీక్ష విరమణ కోసం హనుమాన్ మాలధారులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. భక్తులకు ఇబ్బంది కలుగకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. దీక్షా విరమణ కోసం 300 మంది అర్చకులను, తలనీలాల సమర్పణ కోసం 1500 మంది నాయి బ్రహ్మణులను అధికారులు నియమించారు. 4 ప్రాంతాల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేశారు. కొండపైకి చేరేందుకు ఆర్టీసీ నాలుగు ఉచిత బస్సులను నడుపుతున్నది. తాగునీరు, చలవ పందిళ్లను అధికారులు ఏర్పాటు చేశారు. భద్రాచలం శ్రీ సీతారాముల తరపున భద్రాద్రి ప్రధాన అర్చకులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. కళాకారులు ప్రదర్శించిన వివిధ కళారూపాలు భక్తులను ఆకట్టుకున్నాయి.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

శుక్రవారం | మే | 31 | 2024

జనరల్ న్యూస్ 05

# పాలప్యాకెట్ కోసం వెళితే ప్రాణం తీసిన డిసిఎం

- **వేగంగా వచ్చి బైక్‌ను ఢీకొన్న వ్యాన్**
- **వ్యక్తి ప్రసాద్ అక్కడిక్కడే మృతి..చిన్నారి బాబు సేఫ్**

**హైదరాబాద్,మే30(పీపుల్స్ మోటివేషన్):**

నగరశివారు ప్రాంతంలో దారుణ ప్రమాదం చోటుచేసుకుంది. ఉదయం పాలప్యాకెట్ కోసం వెళ్లిన ఓ వ్యక్తి డిసిఎం రూపంలో వచ్చిన మృత్యువుకు బలయ్యాడు. పాల ప్యాకెట్ కోసం ఉదయాన్నే ఆ తండ్రి తన రెండేళ్ల చిన్నారితో కలిసి వెళ్లాడు. ఇంతలోనే డీసీఎం రూపంలో మృత్యువు అతన్ని కబళించింది. ఏం జరుగుతుందో తెలియని ఆ చిన్నారి గాయాలతో తండ్రి మృతదేహం వద్దే కన్నీళ్లు ఏడుస్తూ కూర్చున్నాడు. స్థానికులు సదరు చిన్నారిని ఆస్పత్రికి తరలించారు. ఈ హృదయ విదారక ఘటన హైదరాబాద్ శివారు అబ్దుల్లాపూర్ మెట్ పరిధిలో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అబ్దుల్లాపూర్‌మెట్ లోని ఇనాంగూడ వద్ద హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై గురువారం ఉదయం కనకప్రసాద్ అనే వ్యక్తి తన రెండేళ్ల కుమారుడితో కలిసి పాల ప్యాకెట్ తీసుకొచ్చేందుకు వెళ్లారు. ఈ క్రమంలో హైవేపై వీరు వెళ్తున్న బైక్‌ను విజయవాడ నుంచి వచ్చిన డీసీఎం వ్యాన్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే ప్రసాద్ మృతి చెందారు. బాలుడికి గాయాలు కాగా.. తండ్రి మృతదేహం వద్దే ఏడుస్తూ కూర్చున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని చిన్నారిని ఆస్పత్రికి తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతుడు ఏపీలోని కొవ్వూరు ప్రాంతానికి చెందినదిగా గుర్తించారు. జీవనోపాధి కోసం 10 రోజుల క్రితమే వీరి కుటుంబం ఈ ప్రాంతానికి వచ్చినట్లు తెలుస్తోంది.

## ఉపాధి కూలీకి వెండినాణాలు లభ్యం

- **మట్టి తవ్వుతుండగా రాతిపాత్రలో నాణాలు**
- **సమాచారం తెలుసుకుని స్వాధీనం చేసుకున్న అధికారులు**

**సిద్దిపేట,మే30(పీపుల్స్ మోటివేషన్):**

ఉపాధి పనులు చేస్తున్న ఓ కూలీకి పురాతన కాలం నాటి వెండినాణాలు లభించాయి. మట్టి తీవ్వుతుండగా ఓ చిన్న డబ్బాలాంటిది దొరికింది. దానిని తెరిచి చూడగా అందులో పాత నాణాలు ఉన్నాయి. సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం నర్సాయిపల్లి గ్రామంలో బుధవారం ఈ ఘటన చోటు చేసుకుంది. ఉపాధి హామీ పథకంలో భాగంగా పనులు చేస్తున్న కూలీలకు ఓ రాతి పాత్ర దొరికింది. దీంతో తొలుత రాతి పాత్రను ఓపెన్ చేసేందుకు కూలీలు భయపడ్డారు. కొంతమంది కూలీలు దానిని తెరిచి చూశారు. ఆ పాత్రలో పురాతన కాలం నాటి 25 వెండి నాణెళిలు, రెండు వెండి ఉంగరాలు లభ్యమయ్యాయి. పురాతన నాణెములు దొరికిన విషయాన్ని గ్రామస్తులు బహిర్గతం చేయగా చేర్యాల సీఐ శ్రీను, మద్దూరు తహసీల్దార్ అనంతరెడ్డి, ఎంపీడీవో రామ్మోహన్ తదితర అధికారులు గ్రామానికి చేరుకొని, కూలీలకు దొరికిన నాణెళిలను పరిశీలించారు. ఇవి నిజాం కాలం నాటి నాణెములుగా భావిస్తున్నట్లు తెలిపారు. వాటిని వెంటనే స్వాధీనం చేసుకున్నారు. ఈ నాణెములు, ఉంగరాలను పురావస్తు శాఖకు పంపించనున్నట్లు అధికారులు తెలిపారు.

## సీనియర్ ఐపీఎస్ అధికారి ఏబీవికి ఊరట

- **క్యాట్ ఉత్తర్వులను రద్దుచేయలేమన్న హైకోర్టు**
- **పోస్టింగ్ ఇవ్వాలంటూ సిఎస్‌కు వినతి**

**అమరావతి,మే30(పీపుల్స్ మోటివేషన్):**

సీనియర్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావుకు హైకోర్టులో ఊరట లభించింది. కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్ క్యాట్ ఉత్తర్వులను సస్పెండ్ చేసేందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. ఏబీవీ సస్పెన్షన్‌ను ఎత్తివేస్తూ ఇటీవల క్యాట్ ఉత్తర్వులు ఇచ్చింది. ఆ ఉత్తర్వులను నిలుపుదల చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం.. క్యాట్ ఉత్తర్వులను సస్పెండ్ చేసేందుకు నిరాకరిస్తూ ప్రభుత్వ అప్పీల్‌ను కొట్టివేసింది. రక్షణ పరికరాల కొనుగోలు వ్యవహారంలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలతో వైకాపా ప్రభుత్వం ఏబీ వెంకటేశ్వరరావును సస్పెండ్ చేసింది. ఆ తర్వాత ఆయన క్యాట్‌ను ఆశ్రయించిగా.. సస్పెన్షన్‌ను సమర్థించింది. అనంతరం ఆయన హైకోర్టుకు వెళ్లగా.. ఉన్నత న్యాయస్థానం సస్పెన్షన్‌ను కొట్టివేసింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లింది. సర్వీసులో ఉన్న అధికారిని రెండేళ్ల కంటే ఎక్కువ కాలం సస్పెన్షన్‌లో ఉంచొద్దని ఆదేశిస్తూ.. ఏబీ వెంకటేశ్వరరావుపై ఉన్న సస్పెన్షన్‌ను రద్దు చేసింది. సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలకనుగుణంగా ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం పోస్టింగ్ ఇచ్చింది. ఆ తర్వాత కొద్ది రోజులకే గతంలో ఏకారణంతో సస్పెండ్ చేశారో.. తిరిగి అదే కారణంతో మరోసారి ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఒకే కారణంతో ప్రభుత్వం తనను రెండుసార్లు సస్పెండ్ చేయడాన్ని సవాల్ చేస్తూ ఏబీ వెంకటేశ్వరరావు క్యాట్‌ను ఆశ్రయించారు. సుదీర్ఘ విచారణ జరిపిన క్యాట్.. ఆయన సస్పెన్షన్‌ను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఏబీవీకి వెంటనే పోస్టింగ్ ఇవ్వాలని.. సస్పెన్షన్ కాలానికి జీతభత్యాలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. క్యాట్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. క్యాట్ ఉత్తర్వులను సస్పెండ్ చేసేందుకు నిరాకరించింది. హైకోర్టు ఆదేశాలతో సీనియర్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు సచివాలయంలో సీఎస్ జవహర్‌రెడ్డిని కలిశారు. ఏపీ హైకోర్టు ఆదేశాల ప్రతిని సీఎస్‌కు అందజేశారు. కోర్టు ఉత్తర్వుల మేరకు పోస్టింగ్ ఇచ్చే అంశంపై త్వరితగతిన ఆదేశాలు ఇవ్వాలని కోరారు. కోర్టు ఉత్తర్వుల ప్రతిని సీఈవో కార్యాలయంలో కూడా ఏబీవీ అందజేశారు.

## రాజముద్రలో చార్మినార్ తొలగింపు

**చార్మినార్ వద్ద బిఆర్ఎస్ ఆందోళన**

**రేవంత్ సర్కార్ మూర్ఖ నిర్ణయాలని కెటిఆర్ విమర్శ**

**హైదరాబాద్,మే30(పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిన కొత్తలోగోలో చార్మినార్ తొలగించడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటి రామారావు ఆందోళనకు దిగారు. పార్టీ శ్రేణులతో కలసి చార్మినార్ వద్దనిరసన చేపట్టారు. రాష్ట్ర అధికారిక చిహ్నంలో మార్పుల నేపథ్యంలో మాజీ మంత్రులు పద్మారావు గౌడ్, రాజయ్య, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, పార్టీ నాయకులతో కలిసి చార్మినార్ వద్ద కేటీఆర్ నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నగర ప్రగతి కనిపించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందని విమర్శించారు. రాష్ట్ర అధికారిక చిహ్నంలో మార్పుల ప్రతిపాదన దృష్ట్యా భారాస నేతలు చార్మినార్ వద్దకు వెళ్లి నిరసన తెలిపారు. కేసీఆర్ పేరు కనిపించకుండా ప్రభుత్వం మూర్ఖపు నిర్ణయాలు తీసుకుంటోంది. రాజకీయ కక్షతోనే మార్పు చేస్తోంది. రాష్ట్ర చిహ్నంలో చార్మినార్‌ను తొలగించడం హైదరాబాదీలను విస్మరించడమే. అమరవీరుల స్థూపం, తెలంగాణ సాంస్కృతిక చిహ్నాలను చేర్చితే అభ్యంతరం లేదు. చిహ్నంలో కాకతీయ తోరణం, చార్మినార్‌ను తొలగించడం మూర్ఖపు నిర్ణయమే కాగలదని విమర్శించారు. హైదరాబాద్ ఐకాన్‌గా చార్మినార్ ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందింది. తెలంగాణ ఉద్యమంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొనలేదు. అందుకే కేసీఆర్ పెట్టిన గుర్తులు మార్చాలని ఆయన చూస్తున్నారు. లోగో మార్పుపై భారాస తరఫున నిరసన కార్యక్రమాలు చేపడతాం అని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూర్ఖపు నిర్ణయాలు తీసుకుంటున్నదని, వాటిని అంగీకరించేది లేదని కేటీఆర్ అన్నారు. ఎన్నో పోరాటాలు, త్యాగాలతో తెలంగాణ సాధించుకున్నామని చెప్పారు. పదేండ్లలో సాధించిన ప్రగతిని కాదని కాంగ్రెస్ సర్కార్ మొండి వైఖరి అవలంబిస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..లోగో నుంచి కాకతీయ కళాతోరణం, చార్మినార్‌ను తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ సర్కార్ ఉద్దేశ పూర్వకంగా రాజముద్రను మారుస్తున్నదని చెప్పారు.హైదరాబాద్ అంటే అందరికీ గుర్తొచ్చేది చార్మినారని తెలిపారు. ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరించొద్దని సూచించారు. కాగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షతోనే మార్పు చేస్తున్నదని తెలిపారు. రాజముద్రను ఇంత అత్యవసరంగా మార్చాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. లోగోలో చార్మినార్‌ను తొలగించడం అంటే హైదరాబాదీలను అవమానించడమేనన్నారు. అధికారిక చిహ్నంలో మార్పు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా నిరసన చేపడతామని హెచ్చరించారు. అమర వీరుల స్థూపాన్ని రాజముద్రలో పెట్టినంత మాత్రాన.. కాంగ్రెస్ పార్టీ వల్ల అమరులైన వారి తల్లిదండ్రులు సంతోష పడరని చెప్పారు. సోనియా గాంధీ బలి దేవత అని చెప్పిన రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ పార్టీ రేపటి రోజున ఎన్ని కార్యక్రమాలు పెట్టినా మర్చిపోలేని విషయం ఏంటంటే వేలాది మంది మృతులకి కారణమైన ఆ పార్టీని ప్రజలు క్షమించరని స్పష్టంచేశారు. ఇకపోతే తెలంగాణ అధికారిక చిహ్నంలో మార్పులు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది.. చిహ్నంలో మార్పులు చేర్పులపై కసరత్తులు జరుగుతున్నాయి.. ప్రజలు, ప్రజాజీవితం, ప్రజాస్వామ్యం, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి, అమరుల త్యాగం తదితర అంశాలు ప్రతిబింబించేలా దీనిని రూపొందించేందుకు రేవంత్ సర్కార్ నిర్ణయించింది.. అయితే, అంతకుముందున్న చిహ్నంలోని చార్మినార్, కాకతీయ కళాతోరణాన్ని తొలగిస్తారనే ప్రచారం జరుగుతుండటంతో బీఆర్ఎస్ నిరసనలకు పిలుపునిచ్చింది. తెలంగాణ చిహ్నం మార్పుపై గురువారం రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నిరసనలు తెలుపుతోంది. హైదరాబాద్ చార్మినార్ దగ్గర జరిగిన నిరసనలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. అంతకుముందు రాష్ట్ర చిహ్నం నుంచి చార్మినార్ ను తొలగించడంపై కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. చార్మినార్ దశాబ్దాల తరబడి హైదరాబాద్‌కు ఐకాన్‌గా ప్రపంచంలోనే గుర్తింపు పొందిందని.. నగరం గురించి ఎవరైనా ఆలోచిస్తే వారు ప్రపంచ వారసత్వ హోదా పొందేందుకు అన్ని అర్హతలున్న చార్మినార్ గురించి ఆలోచించకుండా ఉండలేరని చెప్పారు. కానీ ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పనికిరాని కారణాలను సాకుగా చూపుతూ చార్మినార్‌ను రాష్ట్ర అధికారిక ముద్ర నుంచి తొలగించాలని భావిస్తోందంటూ ఎక్స్ లో రాశారు

## కేరళతో పాటు ఈశాన్యంలో నైరుతి ప్రవేశం

- **కేరళలో మొదలైన భారీ వర్షాలు...14 జిల్లాల్లో ఎల్లో అలర్ట్**
- **వారంలోగా తెలుగు రాష్ట్రాల్లో ప్రవేశించే ఛాన్స్**
- **చల్లటి కబురు అందించిన వాతావరణ శాఖ**

**న్యూఢిల్లీ/తిరువనంతపురం,మే30(పీపుల్స్ మోటివేషన్):**

నైరుతి వచ్చేసింది. కేరళ తీరాన్నా గురువారం తాకింది. ఎండలతో అల్లాడుతున్న వేళ దేశ ప్రజలకు భారత వాతావరణ శాఖ చల్లటి వార్త అందించింది. నైరుతి రుతుపవనాలు గురువారం ఉదయం కేరళను తాకినట్లు ఐఎండీ అధికారికంగా ప్రకటించింది. కేర సహా ఈశాన్య రాష్ట్రాలను నైరుతి పవనాలు తాకినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రభావంతో కేరళవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. 14 జిల్లాల్లో ఎల్లో అలర్ట్ జారీ చేశారు. వారంలో తెలుగు రాష్ట్రల్లో ప్రవేశించనున్నట్లు చెప్పారు. లక్షద్వీప్, కేరళలోని కొన్ని ప్రాంతాలకు రుతు పవనాలు విస్తరించేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని వాతావరణ శాఖ ఇప్పటికే అంచనా వేసింది. నాలుగైదు రోజుల్లో రుతు పవనాలు రాయలసీమలోకి ప్రవేశించే ఛాన్స్ ఉందని అధికారులు వెల్లడించారు. వారం ముందుగానే రుతుపవనాల పురోగమనంతో ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. గతేడాది కంటే ఈసారి ముందుగానే నైరుతి పవనాలు కేరళను తాకాయి. దేశ ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వంలో నైరుతి పవనాలు కీలక పాత్ర పోషిస్తాయి. మన దేశంలో 52 శాతం నికర సాగుభూమికి ఇప్పటికీ వర్షపాతమే ఆధారమే. ఈ సాగు భూమి నుంచి ఏకంగా 40 శాతం వ్యవసాయ ఉత్పత్తులు దిగుబడి అవుతాయి. అటు, ఈ ఏడాది లానినా అనుకూల పరిస్థితులు, భూమధ్యరేఖ వద్ద పసిఫిక్ మహాసముద్రం చల్లబడడం, ఆగస్ట్ - సెప్టెంబర్ నాటికి ప్రారంభమయ్యే అవకాశం ఉన్న క్రమంలో ఈసారి సీజన్ లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదవుతుందని వాతావరణ శాఖ అధికారులు గత నెలలోనే అంచనా వేశారు. వాయువ్య, తూర్పు, ఈశాన్య రాష్టాల్లోని కొన్ని ప్రాంతాలు మినహా చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. 1951 నుంచి 2023 వరకూ ఎల్‌నినో తర్వాత లానినా వచ్చిన సందర్భాల్లో భారత్‌లో తొమ్మిదిసార్లు మంచి వర్షాలు కురిశాయని.. ఈ ఏడాది కూడా రుతుపవనాలు కదలిక అనుకూలంగా ఉందని వివరించారు. సాధారణంగా ఈశాన్య భారతంలో జూన్ 5కు అటు, ఇటుగా రుతు పవనాలు ప్రవేశిస్తాయి. కానీ ఈసారి మే 30నే ప్రవేశించాయి. రేమాల్ తుఫాను ప్రభావంతో రుతు పవనాలు వేగంగా కేరళను తాకినట్లు వాతావరణ శాఖ నిపుణులు తెలిపారు.

## తెలంగాణలో మళ్లీ మండుటెండలు

- **రెండ్రోజుల్లో వర్షాలు పడతాయన్న వాతావరణ శాఖ**

**హైదరాబాద్,మే30(పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణవ్యాప్తంగా పలు జిల్లాల్లో ఎండలు దంచికొడుతున్నాయి. హైదరాబాద్ సహా అనేక ప్రాంతాల్లో ఎండలు మండుతున్నాయి. అకాల వర్షాలు ముఖం చాటేయడంతో ఉదయం నుంచే భానుడు ప్రతాపం చూపిస్తున్నాడు. మళ్లీ గరిష్ఠ ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలకుపైగా నమోదవుతున్నాయి. ఈ క్రమంలో తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ తీపికబురు చెప్పింది. రాష్ట్రంలో జూన్ ఒకటి నుంచి మూడురోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. జూన్ ఒకటిన భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబాబూబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. అలాగే, 2వ తేదీ నుంచి 3వ తేదీ వరకు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. శుక్రవారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశాలున్నాయని చెప్పింది. మరో వైపు నైరుతి రుతుపవనాలు కేరళను తాకాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. రుతుపవనాలు లక్షద్వీప్ ప్రాంతం మీదుగా కేరళలోకి ప్రవేశించాయని పేర్కొంది. రుతుపవనాల విస్తరణకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని పేర్కొంది. కర్ణాటక, తమిళనాడులోని కొన్ని భాగాలు, నైరుతి, మధ్య బంగాళాఖాతం, పశ్చిమ బెంగాల్, సిక్కింలోని పలు ప్రాంతాల్లోకి రాబోయే రెండుమూడు రోజుల్లోనే విస్తరిస్తాయని వాతావరణశాఖ తెలిపింది.

## రైలుకిందపడి ఇద్దరు మృత్యువాత

**నల్లగొండ,మే30(పీపుల్స్ మోటివేషన్):**

నల్లగొండ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. గూడ్స్ రైలు కింద పడి ఇద్దరు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. వివాహేతర సంబంధమే వీరిని ఆల్మహత్యకు పురిగొలిపిందని అనుమానిస్తున్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడలోఇద్దరు రైలుకింద పడి బలవన్మరణానికి పాల్పడ్డారు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతులు మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం దుర్గానగర్ వాసులుగా గుర్తించారు. వివాహేతర సంబంధమే ఆత్మహత్యకు కారణమని అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# కేరళ రాజకీయాల్లో మళ్లీ బంగారం స్మగ్లింగ్ ప్రకంపనలు

- బంగారం తరలిస్తూ పట్టుబడ్డ శశిథరూర్ సహాయకుడు
- విచారణకు సహకరిస్తానన్న కాంగ్రెస్ ఎంపి
- ఘటనపై సీరియస్‌గా తీసుకోవాలన్న బిజెపి

**న్యూఢిల్లీ,మే30(పీపుల్స్ మోటివేషన్):**

కేరళ రాజకీయాల్లో మరోసారి బంగారం స్మగ్లింగ్ ప్రకంపనలు సృష్టిస్తోంది. గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రిపైనే ఈ ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా కాంగ్రెస్ సీనియర్ ఎంపీ శశిథరూర్ సహాయకుడు బంగారాన్ని అక్రమంగా తరలిస్తూ కస్టమ్స్ అధికారులకు చిక్కడం కలకలం రేపుతోంది. దిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో బుధవారం ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కన్పించడంతో కస్టమ్స్ అధికారులు వారిని కస్టడీలోకి తీసుకున్నారు. తనిఖీలు చేయగా వారి వద్ద 500 గ్రాములకు పైగా బరువున్న మందపాటి బంగారపు గొలుసును గుర్తించారు. దాని విలువ దాదాపు రూ.35లక్షలు ఉంటుందని తెలిపారు. దీనికి సరైన పత్రాలు చూపించనందున అధికారులు వారిని అరెస్టు చేశారు. నిందితుల్లో ఒకరు ఎంపీ శశిథరూర్ సహాయకుడు శివ కుమార్ ప్రసాద్ అని అధికారులు తెలిపారు. అతడి వద్ద ఏరోడ్రోమ్ ఎంట్రీ పర్మిట్ ఉందని పేర్కొన్నారు. అది ఎంపీ ప్రోటోకాల్ బృందంలో భాగంగా తీసుకున్నాడా? అనే కోణంలో పరిశీలిస్తున్నామని వెల్లడించారు. తాజా పరిణామాలపై శశిథరూర్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. ఎన్నికల ప్రచారం నిమిత్తం ధర్మశాలలో ఉండగా ఈ విషయం తెలిసి షాకయ్యా. అతడు గతంలో నా దగ్గర పనిచేశాడు. ఉద్యోగం నుంచి రిటైర్మెంట్ తీసుకున్న ఆ 72 ఏళ్ల వ్యక్తి తరచూ డయాలసిస్ చేయించుకోవాల్సిన పరిస్థితుల్లో ఉన్నాడు. అందుకే మానవతా దృక్పథంతో పార్ట్ టైం కింద మళ్లీ విధుల్లోకి తీసుకున్నా. ఎయిర్‌పోర్టు ఫెసిలిటేషన్ విషయంలో నాకు అసిస్టెంట్‌గా సేవలు అందిస్తున్నాడు. అయితే ఇలాంటి తప్పులను క్షమించను. ఈ కేసు దర్యాప్తు కోసం అధికారులకు అన్ని విధాలా సహకరిస్తాను. చట్టం తన పని తాను చేసుకుపోతుందని థరూర్ రాసుకొచ్చారు. ఈ వ్యవహారం కేరళ రాజకీయాల్లో దుమారం రేపింది. తాజా ఎన్నికల్లో తిరువనంతపురం నుంచి థరూర్‌పై పోటీ చేసిన కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ దీనిపై స్పందిస్తూ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. అంతకు ముందు సీఎం సెక్రటరీ బంగారం స్మగ్లింగ్‌లో చిక్కారు. ఇప్పుడు కాంగ్రెస్ ఎంపీ సహాయకుడిని అరెస్టు చేశారు. ఇండియా కూటమిలోని మిత్రపక్షాలైన సీపీఎం, కాంగ్రెస్.. పసిడి అక్రమ రవాణాలోనూ భాగస్వాములయ్యాయి' అని దుయ్యబట్టారు. 2020లో దుబాయ్ నుంచి తిరువనంతపురం వచ్చిన యూఏఈ దౌత్యకార్యాలయ సిబ్బంది బ్యాగుల్లో 30 కిలోల బంగారం బయటపడిన సంగతి తెలిసిందే. ఆ బ్యాగును కేరళ సీఎం పనరయి విజయన్ స్వయంగా నిర్వహించే ఐటీశాఖలో ఓ ప్రాజెక్టులో బిజినెస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా పనిచేసిన స్వప్నా సురేశ్ తెప్పించినట్లు తేలింది. అయితే, ఈ స్మగ్లింగ్ (ఉనీటె ఞాపబీణణెతినిణ) వెనుక సీఎం, ఆయన కుటుంబసభ్యులకూ భాగం ఉందంటూ ఆమె చేసిన ఆరోపణలు అప్పట్లో రాష్ట్ర రాజకీయాలను కుదిపేశాయి.

## రాష్ట్ర గీతంగా జయ జయహే తెలంగాణ గేయం

- రెండు వర్షన్లలో రూపొందించిన కవి అందెశ్రీ
- ఆమోదించిన సీఎం రేవంత్ రెడ్డి
- లోగోపై అసెంబ్లీలో చర్చిస్తామని వెల్లడి
- జూన్2న ఆవిర్భావ వేడుకల్లో ఆవిష్కరణ
- అఖిలపక్షభేటీలో గేయాన్ని ఆలపించిన కీరవాణి బృందం
- గేయం బాగుందని కితాబిచ్చిన నేతలు

**హైదరాబాద్,మే230(పీపుల్స్ మోటివేషన్):**

జయ జయహే తెలంగాణ గేయాన్ని ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర గీతంగా ఆమోదించినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి ఈ ఏడాది జూన్ 2వ తేదీ నాటికి పదేండ్లు పూర్తవుతున్న సందర్భంగా దశాబ్ది ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అదే వేడుకల సందర్భంగా జయ జయహే తెలంగాణ గీతాన్ని జాతికి అంకితం చేస్తామని చెప్పారు. ఉద్యమ కాలంలో అందరినీ ఉర్రూతలూగించిన తెలంగాణ ఖ్యాతిని చాటిన ఈ గీతాన్ని భవిష్యత్తులో తరతరాలు పాడుకునేలా, అందరి ఆమోదంతో రాష్ట్ర గీతంగా ఆమోదించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణ కవి, రచయిత అందెశ్రీ ఇరవై ఏండ్ల కిందట రాసిన ఈ గీతాన్ని యథాతథంగా అమోదించినట్లు ప్రకటించారు. ఆస్కార్ అవార్డు గ్రహీత కీరవాణి సంగీతంతో పాటు స్వరాలు కూర్చారు. సచివాలయంలో గురువారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, సీతక్క, కొండా సురేఖతో పాటు మాజీ మంత్రి జానారెడ్డి, ప్రొఫెసర్ కోదండరాంతో పాటు కవి అందెశ్రీ, సంగీత దర్శకులు కీరవాణి, సీపీఐ ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, తెలంగాణ బిల్లును ఆమోదించినప్పుడు సభలో ఉన్న మాజీ ఎంపీలు, ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించిన పార్టీల ప్రతినిధులతో సమావేశమయ్యారు.తెలంగాణ రాష్ట్ర గీతంతో పాటు రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ముగింపు వేడుకల నిర్వహణపై చర్చించారు. జయ జయహే తెలంగాణ గీతాన్ని రెండు వర్షన్లలో తయారు చేశారు. 2.30 నిమిషాల నిడివితో ఒక వర్షన్, 13.30 నిమిషాల నిడివితో పూర్తి వర్షన్ రూపొందించారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ఆలపించేందుకు వీలుగా పూర్తి గేయంలో ఉన్న మూడు చరణాలతో రెండున్నర నిమిషాల నిడివితో సంక్షిప్త గేయం ఉంటుందని సీఎం ప్రకటించారు. ఈ రెండింటినీ రాష్ట్ర గీతంగానే పరిగణిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా కీరవాణి సంగీత సారథ్యంలోని యువ గాయనీ గాయకుల బృందం ఆలపించిన ఈ గీతం అందరినీ అలరించింది. తెలంగాణ పునర్నిర్మాణంలో భాగంగా తమ ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపట్టిందని, అందులో భాగంగానే రాష్ట్రానికి సంబంధించిన సంక్షిప్త రూపం టీఎస్ ను టీజీగా మార్చినట్లు సీఎం తెలిపారు. వాహనాల రిజిస్ట్రేషన్ నెంబర్లతో పాటు అన్ని ప్రభుత్వ సంస్థలు టీజీగా మార్పు చేశామన్నారు. కేబినేట్ లో తీసుకున్న నిర్ణయం మేరకే రాష్ట్ర గీతాన్ని ఆమోదించటం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం అధికారిక చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చాలని నిర్ణయం జరిగిందని సీఎం చెప్పారు. ఇప్పటికే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల కళాకారుల నుంచి దాదాపు 500 నమూనాలు తమకు అందినట్లు సీఎం చెప్పారు. ఇంకా నమూనాలన్నీ చర్చల దశలోనే ఉన్నాయని, చిహ్నానికి సంబంధించిన తుది రూపమేదీ ఇంకా ఖరారు కాలేదని చెప్పారు. తెలంగాణ తల్లి విగ్రహానికి సంబంధించి కూడా తుది నిర్ణయమేది జరగలేదని, కళాకారులు వివిధ నమూనాలు తయారు చేస్తున్నట్లు చెప్పారు. కొత్త చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహాలకు సంబంధించి అపోహలు, తప్పుడు ప్రచారాలకు తావు లేకుండా అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. అందరికీ ఆమోదయోగ్యంగా ఉండేలా తెలంగాణ ప్రతిష్ఠను ఇనుమడించేలా, భావి తరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండేలా తమ కార్యాచరణ ఉంటుందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ఖరారు చేసిన రాష్ట్ర అధికార గీతంపై కాంగ్రెస్, మిత్రపక్ష నేతలు హర్షం వ్యక్తం చేశారు. సచివాలయంలో కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, తెజస నేతలతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశయ్యారు. ఈ సందర్భంగా.. సంగీత దర్శకుడు కీరవాణి, ఆయన బృందం 'జయ జయహే తెలంగాణ' గీత్నాని ఆలపించారు. గీతంలో చేసిన మార్పులను కవి అందెశ్రీ వివరించారు. 13 చరణాలతో ఉన్న పూర్తి గీతం నిడివి 13.30 నిమిషాలు ఉంటుందని తెలిపారు. చరణాలు తగ్గించి రెండున్నర నిమిషాలతో రూపొందించిన గీతాన్ని కూడా వినిపించారు. రెండూ బాగున్నాయని నేతలు అన్నారు. మఖ్దూం మొహినుద్దీన్, కొమురం భీం, షేక్ బందగీ వంటి తెలంగాణ యోధుల పేర్లు కూడా ఆ గీతంలో చేర్చాలని నాయకులు సూచించగా.. పరిశీలించాలని కవి అందెశ్రీకి సీఎం సూచించారు. రాష్ట్ర అధికార చిహ్నాన్ని ఇంకా ఖరారు చేయలేదని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. చిహ్నంపై ఎలాంటి భేషజాలు, పంతాలు లేవని చెప్పారు. అందరి సూచనలు తీసుకుంటామని.. అవసరమైతే కేబినెట్, అసెంబ్లీలో చర్చించాకే తుది నిర్ణయం ఉంటుందని తెలిపారు.

## విద్యార్థుల జీవితాలతో ఐటీడీఏ చెలగాటం

**వరంగల్,మే30(పీపుల్స్ మోటివేషన్):**

హన్మకొండ, జనగామ,ములుగు, మహబూబాబాద్, భూపాలపల్లి, వరంగల్ జిల్లాల ఐటీడీఏ పరిధి పాఠశాలలో, హాస్పిటల్స్, సెల్ఫ్‌మేనేజ్‌మెంట్, హాస్టల్స్,వైటీసీఎస్,పీఈటీసీలలో డీటీడీవోల డిపుటేషన్స్ దందా అంతాఇంత కాదని గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి.ఈ డిప్యుటేషన్స్‌కు ప్రధాన కారణం గిరిజన సంక్షేమ శాఖ కమిషనరేనని ఆ సంఘం ప్రతినిధులు ఆరోపిస్తున్నారు.ఈ ఆరు జిల్లాలోని పాఠశాలల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందంటున్నారు. అక్కడి పాఠశాలల పరిస్థితిని తెలుసుకోకుండ క్రిందిస్థాయి అధికారులు ఇచ్చే తప్పుడు నివేదికలు చూసి ఇదే వాస్తవమని ప్రకటించడం విచారకమని గిరిజన సంఘాల నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నియబంధనలకు విరుద్దంగా డిప్యూటేషన్స్ కొనసాగుతున్నా యని అనేక మార్లు గిరిజన సంఘాలు ఫిర్యాదు చేసిన గిరిజన సంక్షేమం ఉన్నతాధికారులు నోరుమెదపక పోవడం విడ్డూరంగా ఉందని వారు వాపోతున్నారు.ఈ డిప్యూటేషన్స్ కారణంగా ఈ ఆరు జిల్లాల్లోని గిరిజన బాలుర, బాలికల పాఠశాలలో ఎన్‌రోల్‌మెంట్, 10వ తరగతి ఫలితాలపై ప్రభావం చూపుతున్నాయని వారు అంటున్నారు. దీంతో పాఠశాలలపై నమ్మకాలు పోతున్నాయి.

## ఇండియా కూటమిదే అధికారం

- ఫలితాలు రాగానే 48 గంటల్లో ప్రధానిని తేల్చేస్తాం
- కాంగ్రెస్ నాయకుడు జైరామ్ రమేశ్ వెల్లడి

**న్యూఢిల్లీ,మే30(పీపుల్స్ మోటివేషన్):**

లోక్ సభ ఎన్నికల్లో ఇండియా నిర్ణయాత్మక తీర్పును పొందుతుందని , 48 గంటల్లోనే ప్రధానిని ఎన్నుకుంటుందని కాంగ్రెస్ నాయకుడు జైరామ్ రమేశ్ గురువారం తెలిపారు. ఇండియా బ్లాక్ గరిష్ఠ సీట్లను పొందగలదని కూడా ఆయన తెలిపారు. ఏడోదశ లోక్‌సభ ఎన్నికల ప్రచారం చివరి రోజున ఆయన మీడియాతో మాట్లాడుతూ 'ఇండియన్ నేషనల్ డెవలప్ మెంట్ ఇన్క్లూజివ్ అలెయెన్స్(ఇండియా) దిగువ సభలో 272కు పైగా సీట్లు గెలుచుకుంటుందన్న ధీమా వ్యక్తం చేశారు. ఇండియా 'జన్బంధన్' పార్టీలో ప్రజా తీర్పును పొందాక ఎన్ డిఏ పార్టీలు కూడా సంకీర్ణంలో చేరతాయి. అయితే కాంగ్రెస్ అధిష్ఠానం ఎవరిని తీసుకోవాలి, ఎవరిని తీసుకోకూడదనేది నిర్ణయిస్తుందని పేర్కొన్నారు. నితీశ్ కుమార్, ఎన్. చంద్రబాబు నాయుడు వంటి వారిని చేర్చుకుంటారా? అని అడిగినప్పుడు జైరామ్ రమేశ్ నితీశ్ కుమార్ పల్టీ కొట్టడంలో మాస్టర్' అన్నారు. చంద్రబాబు నాయుడు 2019 లో కాంగ్రెస్ మిత్రపక్షంగా ఉన్నారు. ఇండియా జనబంధన్ ప్రజా తీర్పును పొందాక కేవలం ఇండియా పార్టీలే కాక, ఎన్ డిఏ పార్టీలు కూడా సంకీర్ణంలో చేరొచ్చని అన్నారు.సోనియా గాంధీ, ఖర్గే, రాహుల్ గాంధీలతో కూడిన కాంగ్రెస్ హై కమాండ్ ఇండియా బ్లాక్ లో ఎవరిని చేర్చుకోవాలో, ఎవరిని చేర్చుకోకూడదన్నది నిర్ణయిస్తుందని వివరించారు.

## రాజధాని నుంచి నిర్మాణసామాగ్రి తరలింపు

- ఎట్టకేలకు అడ్డుకున్న సిఆర్‌డిఏ అధికారులు

**అమరావతి,మే30(పీపుల్స్ మోటివేషన్):**

రాజధాని ప్రాంతం నుంచి నిర్మాణ సామగ్రి తరలింపు వ్యవహారంపై ఎట్టకేలకు సీఆర్‌డీఏ స్పందించింది. గురువారం అమరావతి నుంచి తరలిస్తున్న సామగ్రిని సీఆర్‌డీఏ అధికారులు అడ్డుకున్నారు. అమరావతిలోని తాళ్లాయిపాలెం గ్రామంలో ఎల్‌అండ్‌టీ సంస్థకు చెందిన యార్డ్ నుంచి భూగర్భ విద్యుత్తు కేబుళ్లకు అమర్చేందుకు ఉపయోగించే ప్లాస్టిక్ స్పేసర్‌లను తరలిస్తుండగా అడ్డుకున్నారు. ఎల్‌అండ్‌టీ స్టాక్ యార్డులో సీఆర్‌డీఏ ఇంజినీరింగ్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. అయితే, ప్లాస్టిక్ స్పేసర్‌లకు సీఆర్‌డీఏ ఎలాంటి బిల్లులు చెల్లించలేదని అధికారులు స్పష్టం చేశారు. ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సామగ్రిని తరలించడం పట్ల సంబంధిత గుత్తేదారు సంస్థకు నోటీసులు జారీ చేసినట్టు సీఆర్‌డీఏ తెలిపింది. ఇకపై అమరావతి ప్రాంతంలో నిర్మాణాలకు ఉద్దేశించిన సామగ్రి తరలింపునకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని గుత్తేదారు సంస్థలకు సీఅర్‌డీఏ స్పష్టం చేసింది. రాజధాని అమరావతిలో గత కొన్ని రోజులుగా విద్యుత్తు తీగల బండిళ్ల తరలింపు కొనసాగింది. మంగళవారం ఓ ప్రైవేటు ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ 8 బండిళ్లను 4 కంటెయినర్లలో విశాఖపట్నం జిల్లా అచ్యుతాపురానికి తీసుకెళ్లింది. ఎన్నికల ఫలితాలు రావడానికి కొద్ది రోజుల ముందు రాజధాని సామగ్రిని తరలించడం దారుణమని రాజధాని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పిన్నెల్లి అనుచరులతో ప్రాణభయం

- దాడిలో గాయపడ్డ టిడిపి పోలింగ్ ఏజెంట్
- హైదరాబాద్‌లో చంద్రబాబును కలసి వివరణ

**అమరావతి,మే30(పీపుల్స్ మోటివేషన్):**

ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పోలింగ్ రోజు, ఆ తర్వాత మాచర్లలో వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు సృష్టించిన అరాచకం అంతా ఇంతా కాదు. పోలింగ్ కేంద్రాల్లో పిన్నెల్లి సోదరులు తెలుగుదేశం పార్టీ ఏజెంట్లపై హింసకు పాల్పడిన విషయం తెలిసిందే. అయితే టీడీపీ పోలింగ్ ఏజెంట్ నోముల మాణిక్యాలరావు పిన్నెల్లి చేతిలో తీవ్రంగా గాయపడ్డారు. గురువారం హైదరాబాద్‌లో టీడీపీ అధినేత నారాచంద్రబాబు నాయుడును తన నివాసంలో కలిశారు. పిన్నెల్లి సోదరుల అరాచకాన్ని బయటపెట్టాక తనకు ప్రాణహాని ఉందని ఆందోళన వ్యక్తం చేశాడు. పిన్నెల్లి సోదరుల అరాచకాలపై మీడియాతో మాట్లాడటం, పోలీసులకు ఫిర్యాదు ఇచ్చినప్పటి నుంచి మరింత కక్షగట్టారని చంద్రబాబుకు మాణిక్యాలరావు వివరించారు. ఎమ్మెల్యే, అతని సోదరుడు తనను, తన కుటుంబాన్ని అంతమొందించేందుకు ప్రైవేటు సైన్యాన్ని ఉసిగొల్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రాణభయంతో ప్రస్తుతం హైదరాబాద్‌లో తలదాచుకున్నానని అన్నారు. పిన్నెల్లి చేతిలో తనకు ప్రాణహాని ఉందని ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాకు కూడా మొరపెట్టుకున్నానని వాపోయారు. ధైర్యంగా ఉండాలని, పార్టీ అండగా ఉంటుందని చంద్రబాబు భరోసా ఇచ్చారు. మాణిక్యాలరావు పోరాటాన్ని చంద్రబాబు అభినందించారు.

## సజ్జల వ్యాఖ్యలు అభ్యంతరకరం

- వెంటనే చర్యలు తీసుకోవాలన్న దేవినేని

**అమరావతి,మే30(పీపుల్స్ మోటివేషన్):**

ఎన్నికల కౌంటింగ్ రోజున ఆందోళనలను ప్రేరేపించేలా ప్రభుత్వ సలహాదారు, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. వైసీపీ ఏజెంట్ల సమావేశంలోఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించి కౌంటింగ్ పక్రియకు భంగం కలిగించేలా సజ్జల మాట్లాడారని మండిపడ్డారు. గురువారం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో దేవినేని ఉమా మీడియాతో మాట్లాడుతూ... సజ్జల రామకృష్ణారెడ్డిపై వెంటనే క్రిమినల్, బెదిరింపు వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఎన్నికల చట్టాలను ధిక్కరించేలా కౌంటింగ్ ఏజెంట్లను ప్రేరేపించడం ద్వారా మోడల్ ప్రవర్తనా నియమావళిని సజ్జల ఉల్లంఘించారని చెప్పారు. కౌంటింగ్ పక్రియకు ముందు సజ్జల రామకృష్ణా రెడ్డి చేసిన తీవ్రమైన నేరంగా పరిగణించాలని కోరారు.సజ్జల వ్యాఖ్యలను చూస్తుంటే.. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల విధుల్లో ఉన్న ప్రభుత్వోద్యోగులను బెదిరించినట్లేనని అన్నారు. సజ్జల ప్రకటన రెచ్చగొట్టే విధంగా ఉందని చెప్పారు. కౌంటింగ్ పక్రియకు భంగం కలిగించే ఉద్దేశ్యంతో అతను మోడల్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారని అన్నారు. వివిధ వర్గాల మధ్య, సమూహాల మధ్య చీలిక, ద్వేషం సృష్టించే ఉద్దేశ్యంతో సజ్జల ఉన్నారన్నారు. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం ఆయనపై క్రిమినల్ కేసు నమోదుచేయాలని ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు. కాగా.. సజ్జలపై వ్యాఖ్యలపై తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో న్యాయవాది గూడపాటి లక్ష్మీనారాయణ ఫిర్యాదు చేశారు.

## ఆదిలాబాద్‌లో పత్తి రైతుల ఆందోళన

**రైతులకు న్యాయచేస్తామని అధికారుల హామీతో విరమణ**

**ఆదిలాబాద్,మే30(పీపుల్స్ మోటివేషన్):**

పత్తివిత్తనాల కోసం రైతుల ఆందోళన కొనసాగుతోంది. ఆదిలాబాద్‌లో వరుసగా మూడోరోజూ రైతులు విత్తనాల కోసం రోడ్డెక్కారు. అయితే పలు జిల్లాల్లో విత్తన సంక్షోభం నెలకొన్నది. విత్తనాల కోసం రైతుల వెతలు అన్నీ ఇన్నీ కావు. పచ్చిరొట్ట విత్తనాలనే పంపిణీ చేయలేక రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేసింది. జనుము, జీలుగ, పచ్చి రొట్ట విత్తనాలు ఇవ్వలేని ప్రభుత్వం ఎరువులు, విత్తనాలు సరిపడా ఇస్తుందా..అని రైతులు ప్రశ్నిస్తున్నారు. తాజాగా పత్తి విత్తనాలకొరతపై రైతుల ఆగ్రహం వ్యక్తంగా చేస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో వరుసగా మూడో రోజు విత్తనాల కొరతతో అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారు. వ్యాపారులు ఒక్కో రైతుకు రెండు ప్యాకెట్లు మాత్రమే సరఫరా చేస్తున్నారు. విత్తనాల పంపిణీ, ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఆదిలాబాద్ పట్టణంలోని పంజాబ్ చౌక్‌లో రైతులు ధర్నా చేపట్టారు. దీంతో ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయాయి. సమస్యను పరిష్కరించే వరకు ఆందోళన విరమించే ప్రసక్తే లేదని రైతులు తేల్చి చెప్పారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విత్తనాల కొరత తీర్చాలని డిమాండ్ చేస్తున్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
శుక్రవారం । మే । 31 । 2024
జనరల్ న్యూస్ 07

# అందెశ్రీ గీతంపై బిఆర్ఎస్ రాద్ధాంతం

- ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ ఆగ్రహం

**రాజన్న సిరిసిల్ల,మే230(పీపుల్స్ మోటివేషన్):**

జయ జయహే తెలంగాణ గీతంపై బీఆర్ఎస్ నాయకులు అనవసరపు రాద్ధాంతం చేస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ ఫైరయ్యారు. ప్రముఖ తెలంగాణ కవి అందెశ్రీ రాసిన జయ జయహే తెలంగాణ పాటను రాష్ట్ర గీతంగా కాంగ్రెస్ సర్కార్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ గీతానికి తుది మెరుగులు దిద్దుతుంది సర్కార్. ఆస్కార్ విన్నర్, ప్రముఖ సంగీత దర్శకులు ఎం ఎం కీరవాణి సంగీత సారథ్యంలో ఈ పాటను రీక్రియేట్ చేస్తున్నారు. ఆయితే, ఆంధ్రవాళ్లు రాష్ట్ర గీతానికి సంగీతం అందించడమేందని బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ క్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారంపై మండిపడ్డారు. ఈ సందర్భంగా వారిని ప్రశ్నిస్తూ వీడియో విడుదల చేశారు. తెలంగాణ ఉద్యమం పేరిట అధికారంలోకి వచ్చిన కేసీఆర్ 10 సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలించి... కనీసం జయ జయహే తెలంగాణ గేయాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించలేదని విమర్శించారు. నేడు తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి.. జయ జయహే తెలంగాణ గేయాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటిస్తామంటే కేసీఆర్, కేటీఆర్ అనవసరపు రాద్ధాంతం చేస్తున్నారన్నారని దుయ్యబట్టారు. తెలంగాణ గుండె తడి తెలిసిన అణగారిన వర్గానికి చెందిన అందెశ్రీ రాసిన గేయాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటిస్తే..బీఆర్ఎస్ నాయకులు తట్టుకోలేకపోతున్నారని మండిపడ్డారు.

## విత్తనాలు బ్లాక్ మార్కెట్ చేస్తే పిడి చట్టం ప్రయోగం

- గతేడాదికన్నా మించి అందుబాటులో విత్తనాలు
- కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు
- రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా తెలంగాణ అవతరణోత్సవాలు
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్ శాంతికుమారి



**హైదరాబాద్,మే230(పీపుల్స్ మోటివేషన్):**

రాష్ట్రంలో విత్తనాలను బ్లాక్ మార్కెట్‌లకు తరలించి, కృత్రిమ కొరతను సృష్టించే వ్యాపారులపై పీడీ చట్టం కేసులను నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో వానాకాలం పంటలకు విత్తనాల సరఫరా, జూన్ 2వ తేదీన జరిపే రాష్ట్ర అవతరణ ఉత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో గురువారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రస్తుత వానాకాలం సీజన్‌కు సంబంధించి గత సంవత్సరం కన్నా అధిక మొత్తంలో వివిధ రకాల పంట విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయని సీఎస్ శాంతికుమారి తెలిపారు. విత్తనాల పంపిణీలో ఏవిధమైన ఆందోళన చెందవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో అధిక డిమాండ్ ఉన్న పత్తి, సోయా, మొక్కజొన్న హైబ్రిడ్ విత్తనాలు సరిపడా ఉన్నాయని తెలిపారు. వీటితోపాటు జీలుగ విత్తనాలు కూడా కావాల్సినంతగా అందుబాటులో ఉన్నాయన్నారు. వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులచే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విత్తన వ్యాపారుల గోదాములు, దుకాణాలను తనిఖీ చేయించాలని జిల్లా కలెక్టర్లను సీఎస్ ఆదేశించారు. గోదాములు, విత్తన విక్రయ కేంద్రాల వద్ద పర్యవేక్షణకు ప్రత్యేక బృందాలను అక్కడే నియమించాలని సూచించారు. జూన్ మాసాంతం వరకు విత్తన విక్రయాలు కొనసాగే అవకాశం ఉన్నందున, జిల్లా కలెక్టర్లు ప్రతి రోజూ విత్తన పంపిణీలపై సమీక్షించడంతోపాటు విధిగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి స్టాక్ రిజిస్టర్లు, పంపిణీ విధానాన్ని పరిశీలించాలని ఆదేశించారు. రైతులతో సమావేశమై, సరిపడా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వారిలో విశ్వాసం కల్పించాలని సూచించారు. ఇతర రాష్ట్రాల నుంచి రైతులు వచ్చి ఇక్కడి విత్తనాలు కొనుగోలు చేయకుండా నివారించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. విత్తనాల లభ్యత సమాచారాన్ని రైతులకు ఎప్పటికప్పుడు తెలియ చేయాలన్నారు. తెలంగాణా రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ 2వ తేదీన రాష్ట్ర సాధన కోసం అమరులైన వారికి నివాళులు అర్పించిన అనంతరం జాతీయ పతాకావిష్కరణ చేయాలని జిల్లా కలెక్టర్లకు సీఎస్ శాంతికుమారి సూచించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల్లో నిర్వహించే ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, ఇతర ప్రముఖులు, జిల్లా అధికారులను ఆహ్వానించాలని సూచించారు. రాష్ట్ర స్థాయిలో పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమంలో అమర వీరులైన వారి కుటుంబ సభ్యులకు, ఉద్యమ కారులకు జిల్లా కలెక్టర్ల ద్వారా ఆహ్వానం పంపుతున్నట్లు తెలియజేశారు.

## ఎన్ఎస్‌యూఐ జాతీయ కార్యదర్శి సంపత్‌రాజు హత్య

**అనంతపురం,మే30(పీపుల్స్ మోటివేషన్):**

సత్యసాయి జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. గుర్తు తెలియని దుండగులు ఓ వ్యక్తిని కొడవలితో నరికి చంపిన సంఘటన స్థానికంగా కలకలం రేపింది. న్యాయవాది, ఎన్ఎస్‌యూఐ జాతీయ కార్యదర్శి సంపత్‌రాజును సత్యసాయి జిల్లా ధర్మవరం చెరువు కొడవలితో నరికి చంపారు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సంపత్‌రాజు హత్యకు భూ తగాదాలే కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. హత్యకు గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఇదేరోజు అధికారంలోకి వచ్చాం

- మళ్లీ అభివృద్ధి విశగా అడుగులు వేద్దాం
- జగన్ ఆసక్తికర ట్వీట్

**అమరావతి,మే230(పీపుల్స్ మోటివేషన్):**

2019 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో వైస్సార్సీపీ ప్రభంజనం సృష్టించిన విషయం తెలిసిందే. 175 స్థానాలకుగానూ 151 చోట్ల విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఆ ఎన్నికల్లో టీడీపీ 23 స్థానాలకు పరిమితం కాగా, జనసేన ఒకే ఒక నియోజకవర్గంలో విజయం సాధించింది. ఆ జ్ఞాపకాలను వైసీపీ అధ్యక్షుడు, ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి మరోసారి స్మరించుకున్నారు. సరిగ్గా ఐదేళ్ల క్రితం ఇదే రోజన మన పార్టీ అధికారంలోకి వచ్చిందన్న వైఎస్ జగన్.. కులం, మతం, ప్రాంతం, రాజకీయాలు చూడకుండా ప్రతి కుటుంబానికీ మంచి చేసిందని తెలిపారు. ప్రజల దీవెనలతో మరోసారి వైసీపీ అధికారంలోకి రాబోతోందని అన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో ఆసక్తికర పోస్ట్ చేశారు. 'దేవుడి దయ, ప్రజలిచ్చిన చారిత్రాత్మక తీర్పుతో సరిగ్గా ఐదేళ్ల క్రితం ఇదే రోజన మన పార్టీ అధికారంలోకి వచ్చింది. కులం, మతం, ప్రాంతం, రాజకీయాలు చూడకుండా ప్రతి కుటుంబానికీ మంచి చేసింది. ప్రజలందరి దీవెనలతో మళ్లీ ఏర్పాటుకానున్న మన ప్రభుత్వం ఇదే మంచిని కొనసాగిస్తూ రాష్ట్ర సమగ్రాభివృద్ధి దిశగా మరిన్ని అడుగులు ముందుకేస్తుంది..' అని వైఎస్ జగన్మోహనరెడ్డి ట్వీట్ చేశారు. ఆ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది.

## పోస్టల్ బ్యాలెట్లపై ఇసి స్పష్టత

**అటెస్టేషన్ ఉంటే సరిపోతుందని వెల్లడి**
**వైసిపి అభ్యంతరాలు తోసిపుచ్చిన ఇసి**

**అమరావతి,మే30(పీపుల్స్ మోటివేషన్):**

ఏపీలో పోస్టల్ బ్యాలెట్ల వ్యవహారంపై కేంద్ర ఎన్నికల సంఘం మరోమారు స్పష్టత ఇచ్చింది. 13ఏ ఫాంపై అటెస్టేషన్ అధికారి సంతకం ఉంటే సరిపోతుందని, సీల్ హోదా లేకున్నా ఓటు చెల్లుబాటు అయ్యే విధంగా గుర్తించాలని రిటర్నింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆర్వో ధ్రువీకరణ తర్వాతే అటెస్టేషన్ అధికారి 13ఏ ఫాంపై సంతకం చేశారని, ఈ మేరకు ఏపీ సీఈవోకు కేంద్ర ఎన్నికల సంఘం ప్రిన్సిపల్ సెక్రటరీ అవినాష్ కుమార్ వెల్లడించారు. ఈ నిబంధనలపై వైసీపీ నాయకులు పేర్నినాని, మంత్రి మేరుగు నాగార్జున తదితరులు అభ్యంతరం తెలియజేస్తూ బుధవారం రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదు పై ఈసీ మరోసారి స్పష్టతను ఇచ్చింది. గతంలో స్టాంప్ లేకపోయినా, చేతితో రాసినా ఆమోదించాలని ఈసీ ఆదేశించారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు కొత్తగా అలా స్టాంప్ వెయ్యకపోయినా, చేత్తో రాయకపోయినా సరే ఆమోదించమని అంటున్నారని పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని నిబంధన ఇక్కడే ఎందుకు తీసుకొచ్చారని వెల్లడించారు.ఎన్నికల ఫలితాలు మరో నాలుగు రోజులు మాత్రమే ఉన్న పరిస్థితుల్లో అధికార వైసీపీకి ఎన్నికల కమిషన్ ఇలా ఊహించని ఝలక్ ఇచ్చింది. పోస్టల్ బ్యాలెట్ ఓట్లపై వైసీపీ కొన్ని అభ్యంతరాలు వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. దీనిపై అటు హైకోర్టు..ఇటు ఎన్నికల కమిషన్‌ను వైసీపీ నేతలు సంప్రదించారు. అయితే ఈసీ మాత్రం వైసీపీ లేవనెత్తిన విషయాలపై స్పష్టమైన సమాధానం ఇచ్చింది. డిక్లరేషన్‌పై గెజిటెడ్ అధికారి సంతకం మాత్రమే ఉండి.. సీల్, హోదా లేకపోయినా ఆ ఓటు చెల్లుతుందని ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా తేల్చి చెప్పేసింది. దీంతో వైసీపీకి పెద్ద ఎదురుదెబ్బ తగిలినట్టయ్యింది. ఎన్నికల కౌంటింగ్ సమయంలో రిటర్నింగ్ అధికారి ఇటువంటి పోస్టల్ బ్లలెట్లను వ్యాలిడ్ చేయాలని క్లియర్ కట్‌గా ఈసీ ఆదేశాలు జారీచేసింది. ఈ మేరకు కొద్దిసేపటి క్రితం రాష్ట్ర సీఈఓ ముఖేష్ కుమార్ మీనాకు కేంద్ర ఎన్నికల సంఘం ప్రిన్సిపల్ సెక్రటరీ అవినాష్ కుమార్ లేఖ రాయడం జరిగింది. ఈ అంశంలో సీఈఓ ఇచ్చిన మెమోపై హైకోర్టులో ఈ రోజు వైసీపీ లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుపై ఈసీఐ మార్గదర్శకాలకు వ్యతిరేకంగా కొత్త రూల్స్ ఇచ్చిందని.. తద్వారా ఘర్షణలు జరిగే అవకాశం ఉందని పిటిషన్‌లో వైసీపీ పేర్కొంది. ఈ పిటిషన్‌ను అత్యవసరంగా ఇవాళే అత్యవసరంగా విచారించేందుకు న్యాయస్థానం సిద్ధమైంది. ఈలోపే సీఈఓ ఇచ్చిన మెమో సరైనదేనని కేంద్ర ఎన్నికల సంఘం లేఖలో స్పష్టం చేయడంతో వైసీపీ కంగుతిన్నది. మరి హైకోర్టులో తీర్పు ఎలా వస్తుందో అనేదానిపై వైసీపీలో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

## వైభవంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

- ఉదయం గన్‌పార్కల్‌లో అమరులకు నివాళి
- సాయంత్రం ట్యాంక్‌బండ్‌పై కవాతు..లేజర్ షో
- అక్కడే అందశ్రీ గీతం జయజయహే ఆవిష్కరణ

**హైదరాబాద్,మే230(పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించ నున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈసారి ఉదయం, సాయంత్రం రెండు పూటలా ఘనంగా వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. జూన్ 2న ఉదయం 9.30గంటలకు గన్‌పార్క్‌లో అమర వీరుల స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన వారికి సీఎం రేవంత్ రెడ్డి నివాళులు అర్పిస్తారు. ఉదయం 10 గంటలకు పెరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకావిష్కరణ చేస్తారు. పోలీసు బలగాల పెరేడ్, మార్చ్ ఫాస్ట్, వందన స్వీకార కార్యక్రమం ఉంటుంది. తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతాన్ని ఆవిష్కరిస్తారు. అనంతరం సోనియా గాంధీ ప్రసంగం, సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తారు. పోలీసు సిబ్బందికి, ఉత్తమ కాంటింజెంట్లకు అవార్డులను ప్రదానం చేస్తారు. అవార్డు స్వీకర్తలతో ఫోటో సెషన్ అనంతరం కార్యక్రమం ముగుస్తుంది. జూన్ 2వ తేదీ సాయంత్రం ట్యాంక్ బండ్‌పై తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ప్రారంభమవుతాయి. తెలంగాణకు సంబంధించిన హస్తకళలు, ప్రత్యేక ఉత్పత్తులు, వివిధ రకాల ఫుడ్ స్టాల్స్ ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేస్తున్నారు. సాయంత్రం 6.30కు సీఎం ట్యాంక్ బండ్‌కు చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సందర్శిస్తారు. అనంతరం తెలంగాణ కళారూపాల అద్భుత ప్రదర్శనకు అద్దం పట్టే కార్నివాల్ నిర్వహిస్తారు. దాదాపు 700 మంది కళాకారులు ఇందులో పాల్గొంటారు. అనంతరం ట్యాంక్ బండ్ ఏర్పాటు చేసిన వేదికపై 70 నిమిషాల పాటు వివిధ సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఉంటాయి. స్టేజ్‌షో అనంతరం జాతీయ జెండాలతో ట్యాంక్‌బండ్‌పై ఇటు చివర నుంచి అటు చివరి వారకు భారీ ఫ్లాగ్ వాక్ నిర్వహిస్తారు. దాదాపు 5 వేల మంది ఇందులో పాల్గొంటారు. ఈ వాక్ జరుగుతున్నంత సేపు జయ జయహే తెలంగాణ ఫుల్ వర్షన్ గీతాన్ని విడుదల చేస్తారు. అదే వేదికపై తెలంగాణ కవి శ్రీ అందెశ్రీ, సంగీత దర్శకుడు ఎం.ఎం. కీరవాణికి సన్మానం చేస్తారు. రాత్రి 8.50 గంటలకు పది నిమిషాల పాటు హుస్సేన్ సాగర్ మీదుగా ఆకాశంలో రంగులు విరజిమ్మేలా బాణాసంచా కార్యక్రమంతో వేడుకలను ముగిస్తారు. సచివాలయంలో గురువారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్? రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, సీతక్క, కొండా సురేఖతో పాటు మాజీ మంత్రి జానారెడ్డి, ప్రొఫెసర్ కోదండరాంతో పాటు కవి అందెశ్రీ, సంగీత దర్శకులు కీరవాణి, సీపీఐ ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, తెలంగాణ బిల్లును ఆమోదించినప్పుడు సభలో ఉన్న మాజీ ఎంపీలు, ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించిన పార్టీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు.జూన్ 2న ఉదయం 9.30గంటలకు గన్ పార్క్‌లో అమర వీరుల స్థూపం వద్ద ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన వారికి నివాళులు అర్పిస్తారు. ఉదయం 10 గంటలకు పరేడ్ గ్రౌండ్‌లో ముఖ్యమంత్రి జాతీయ పతాకావిష్కరణ చేస్తారు. పోలీసు బలగాల పరేడ్, మార్చ్ ఫాస్ట్, వందన స్వీకార కార్యక్రమం ఉంటుంది. తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతాన్ని ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ ఆవిష్కరిస్తారు. అనంతరంసోనియాగాంధీ ప్రసంగం, ఆ తర్వాత ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ప్రసంగిస్తారు. పోలీసు సిబ్బందికి, ఉత్తమ కాంటింజెంట్లకు అవార్డులను ప్రదానం చేస్తారు.

## పోస్టల్ బ్యాలెట్‌పై హైకోర్టులో వైసిపి పిటిషన్

**అమరావతి,మే230(పీపుల్స్ మోటివేషన్):**

పోస్టల్ బ్యాలెట్ల చెల్లుబాటు అంశంలో హైకోర్టును వైసీపీ ఆశ్రయించింది. ఎన్నికల కమిషన్ ఇచ్చిన మెమోలను సవాల్ చేస్తూ వైసీపీ నేత లేళ్ల అప్పిరెడ్డి లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. పోస్టల్ బ్యాలెట్ పేపర్ వెనక రిటర్నింగ్ అధికారి సీల్ వేయకపోయినా చెల్లుబాటు అవుతుందని ఇప్పటికే ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. డిక్లరేషన్‌పై గెజిటెడ్ అధికారి సంతకం ఉండి సీల్ లేకపోయినా చెల్లుబాటు అవుతుందని చెప్పడంతో ఆయన హైకోర్టుకు వెళ్లారు. ఈ మెమోలు కొట్టివేయాలని లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఉద్యోగులంతా కూటమి వైపు మొగ్గు చూపడంతోనే వైసీపీ హైకోర్టుకు వెళ్లిందని తెదేపా నేతలు చెప్తున్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు చెల్లుబాబు కాకుండా చూసేందుకు వైసీపీ కుటిల రాజకీయాలు చేస్తోందని మండిపడుతున్నారు. ఉద్యోగులంతా కూటమి మద్దతు తెలుపుతున్నారని, ఆ విషయం వైసీపీ అధిష్ఠానానికీ తెలుసన్నారు. అందుకే ఓట్లు చెల్లుబాటు కాకుండా చేసి తమ ఓటు శాతాన్ని పెంచుకోవాలనే ఉద్దేశంతోనే హైకోర్టును ఆశ్రయించారని మండిపడుతున్నారు.

## లెక్కింపులో అలజడి సృష్టిస్తే తక్షణమే అరెస్ట్

**మచిలీపట్నం,మే30(పీపుల్స్ మోటివేషన్):**

ఓట్ల లెక్కింపు సమయంలో ఎవరైనా కౌంటింగ్ కేంద్రంలో అలజడి సృష్టిస్తే తక్షణమే వారిని అరెస్టు చేస్తామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా హెచ్చరించారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు. మచిలీపట్నంలోని కృష్ణా విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బాలాజీ, జిల్లా పోలీసు అధికారి అద్నాన్ నయీమ్ అస్మితో కలిసి ఆయన పరిశీలించారు. ఓట్ల లెక్కింపు ఏర్పాట్లు, కౌంటింగ్ కేంద్రం భద్రతను పరిశీలించామని మీనా తెలిపారు. ఓట్ల లెక్కింపులో పాల్గొనే సిబ్బందికి ఇప్పటికే శిక్షణ ఇచ్చామన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, సీఆర్‌పీఎఫ్ దళాలు భద్రతను పర్యవేక్షిస్తుంటాయని చెప్పారు. ఎన్నికల ఫలితాల తర్వాత జిల్లాలోని కొన్ని గ్రామాల్లో పోలీస్ పికెటింగ్ ఉంటుందన్నారు. ఫలితాల తర్వాత విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని స్పష్టం చేశారు.

08 సినిమా న్యూస్

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## రణ్‌వీర్‌తో ప్రశాంత్‌వర్మ రాక్షసకు బ్రేక్

● అధికారిక ప్రకటన చేసిన చిత్ర బృందం



కొన్ని రోజులుగా ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారిన ..ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో రణ్‌వీర్ సింగ్ హీరోగా తెరకెక్కనున్న 'రాక్షస' ఆగిపోయింది. మైత్రీ మూవీస్ మేకర్స్‌పై రానున్న ఈ చిత్రంపై తాజాగా టీమ్ అధికారిక నోట్ విడుదల చేసింది. ప్రస్తుతానికి వాయిదా పడిందని.. భవిష్యత్తులో వీళ్లిద్దరూ కలిసి పనిచేయనున్నట్లు తెలిపింది.దీని గురించి ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ.. 'రణ్‌వీర్ లాంటి ఎనర్జిటిక్ హీరో దొరకడం చాలా కష్టం. ఎంతో టాలెంటెడ్. భవిష్యత్తులో ఆయనతో కలిసి వర్క్ చేస్తాను' అన్నారు. రణ్‌వీర్ స్పందిస్తూ.. 'ప్రశాంత్ ఆలోచనలు మరోస్థాయిలో ఉంటాయి. మేమిద్దరం కలిసి ప్రాజెక్ట్ చేయాలని చర్చించాం. ఫ్యూచర్‌లో తప్పకుండా చేస్తాం' అన్నారు. మైథలాజికల్ టచ్ ఉన్న పీరియాడికల్ డ్రామాగా రూ.200కోట్లతో పాన్ ఇండియా స్థాయిలో దీన్ని తెరకెక్కించాలని మేకర్స్ భావించిన సంగతి తెలిసిందే. అయితే ఈ చిత్రం ఎందుకు వాయిదా పడిందనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. క్రియేటివ్ డిఫరెన్సెస్ వల్ల ఆగిపోయిందనే రూమర్స్‌ను టీమ్ ఇటీవలే ఖండించడం గమనార్హం.ఇక ప్రస్తుతం ప్రశాంత్ వర్మ 'జై హనుమాన్'తో బిజీగా ఉన్నారు. ఈ ఏడాది ఘన విజయం సాధించిన 'హను-మాన్' కు సీక్వెల్‌గా ఇది రానుంది. 'హను-మాన్' కంటే వందరెట్లు భారీ స్థాయిలో 'జై హనుమాన్' ఉండనుంది. దీని కంటే ముందు 'అధీర', 'మహాకాళి' అని రెండు ప్రాజెక్ట్‌లతో పలకరించనున్నారు.

## ఆసక్తికరంగా హరోంహర మూవీ ట్రైలర్




'యుద్ధం ఎవరితోనైనా సేయొచ్చు.. ఆయుధాలు సేసేవాడితో కాదు' అంటున్నారు సుధీర్‌బాబు. ఆయన హీరోగా నటించిన చిత్రం 'హరోం హర'. జ్ఞానసాగర్ ద్వారక దర్శకుడు. సుమంత్ జి.నాయుడు నిర్మాత. మాళవిక శర్మ కథానాయిక. సునీల్ ముఖ్య పాత్ర పోషించారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ జూన్ 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా గురువారం చిత్ర ట్రైలర్ విడుదల చేశారు. సుధీర్‌బాబు తుపాకీ తయారు చేయడంతో మొదలైన ట్రైలర్ ఆద్యంతం అలరించేలా ఉంది. 1989లో చిత్తూరు నేపథ్యంలో సాగే కథ, కథనాలతో ఈ మూవీని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతోంది.

## యోగిబాబు ప్రధాన పాత్ర లో 'జోర కైతట్టుంగ'

ప్రముఖ హాస్య నటుడు యోగిబాబు ప్రధాన పాత్ర లో 'జోర కైతట్టుంగ' అనే పేరుతో ఓ కొత్త చిత్రం రూపుదిద్దుకుంది. 'తీకులిక్కుం పచ్చై మరం' అనే చిత్రానికి దర్శకత్వం వహించిన వినీష్ మిలీనియం ఈ సినిమాకు డైరెక్షన్ చేస్తున్నారు. వామా ఎంటర్‌టైన్మెంట్ బ్యానరులో జహీర్ అలీ నిర్మాణంలో ఈ చిత్రం తెరకెక్కుతుంది. ఈ సినిమా ఫస్ట్‌లుక్‌ను మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి, శక్తి ఫిలిమ్స్ అధినేత శక్తివేలన్ తాజాగా రిలీజ్ చేశారు.జాతీయ అవార్డు గ్రహీత సినిమాటోగ్రాఫర్ మధు అంబాట్ ఛాయాగ్రహణం అందించే ఈ చిత్రానికి ఎడిటింగ్ సాబు జోసెఫ్, నేపథ్య సంగీతం జితన్ రోషన్, సంగీతం ఎస్.ఎన్. అరుణగిరి. యోగిబాబు స్క్రీన్ జర్నీలో ఈ చిత్రం ఒక కీలక మలుపు చిత్రంగా నిలుస్తుందని, చిత్ర నిర్మాణం పూర్తి చేసుకోగా, పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా దాదాపుగా పూర్తయ్యాయని దర్శకుడు వినీష్ తెలిపారు. ఇందులో హరీష్ ప్యారెడీ, విక్రమ్ ఫేం వాసంతి, జాహీర్ అలీ, మణిమారన్, శాంతిదేవి, మేనక, నైరా అరువి బాలా, మూర్, శ్రీధర్ తదితరులు నటించారు.

## పోలీసులకు ధమ్కీ ఇచ్చిన నివేదిత

దాస్ క దమ్కీ హీరోయిన్ నివేదా పేతురాజ్‌కు సంబంధించిన ఓ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పోలీసులతో ఆమె గొడవపడుతున్నట్లు ఉన్న ఆ వీడియో చూసినవారంతా తమదైన శైలిలో కామెంట్స్ చేస్తున్నారు. ఇంతకీ అందులో ఏముందంటే.. కారులో ప్రయాణిస్తోన్న నివేదను పోలీసులు ఆపి డిక్కీ ఓపెన్ చేయాలని కోరారు. దీనికి ఆమె అంగీకరించకపోగా కోపంగా మాట్లాడారు. 'రోడ్డు వరకు వెళ్తున్నాను. నా దగ్గర పేపర్స్ అన్నీ కరెక్ట్‌గానే ఉన్నాయి. కావాలంటే చెక్ చేసుకోండి. డిక్కీలో ఏం లేవు. అర్థం చేసుకోండి. ఇది పరువుకు సంబంధించిన విషయం. ఇప్పుడు చెప్పినా మీకు అర్థం కాదు. నేను డిక్కీ ఓపెన్ చేయలేను' అని కోపంగా చెప్పారు. ఇదంతా రికార్డు చేస్తున్న వ్యక్తి ఫోన్‌ను ఆమె లాగేసుకున్నారు. అయితే ఇది చూసిన నెటిజన్లు కావాలనే ఇలా చేశారని కామెంట్స్ చేస్తున్నారు. ఏదైనా ప్రమోషన్స్ కోసం ఇదంతా చేసుండొచ్చని భావిస్తున్నారు. 'మెంటల్ మదిలో' అంటూ టాలీవుడ్‌కు ఎంట్రీ ఇచ్చిన నివేద.. చివరిసారి విశ్వక్ సేన్ 'దాస్ కా ధమ్కీ'లో కనిపించారు. ప్రస్తుతం ఏ ప్రాజెక్ట్‌ను ప్రకటించలేదు. దీంతో తన అప్‌కమింగ్ మూవీ కోసం ఇలా ప్రాంక్ చేసి ఉండొచ్చని కొందరు అభిప్రాయపడుతున్నారు.



## మూడు నెలలుగా చెప్పులు లేకుండా తిరుగుతున్నా


నటుడు విజయ్ ఆంటోనీ వ్యాఖ్యలు

బిచ్చగాడు' సినిమాతో తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు తమిళ నటుడు విజయ్ ఆంటోనీ. సంగీత దర్శకుడిగా ఎటువంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి అనంతరం నటుడిగా మారారు. ఇక ఈ నటుడు ప్రస్తుతం 'తుఫాను' అంటూ ప్రేక్షకుల రానున్నాడు. విజయ్ మిల్టన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో శరత్‌కుమార్, సత్యరాజ్, మేఘా ఆకాష్, ధనంజయ, శరణ్య పొన్వన్నన్, మురళీ శర్మ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే ఫస్ట్ లుక్ విడుదల చేసిన చిత్రబృందం తాజాగా టీజర్‌ను వదిలింది. అయితే ఈ టీజర్ ఈవెంట్‌లో విజయ్ ఆంటోని చెప్పులు లేకుండా రావడం అందరిని షాక్‌కు గురిచేసింది. ఇక ఇదే విషయంపై విజయ్ అంటోనిని మీడియా అడుగగా విజయ్ స్పందిస్తూ.. నేను గత మూడు నెలల నుంచి చెప్పులు లేకుండా నడుస్తున్నాను. ఇలానే షూటింగ్ వెళుతున్నాను. అయితే ఇలా చూసిన చాలామంది నన్ను ఏదైనా దీక్ష చేస్తున్నారా అని అడుగుతున్నారు. అలాంటిదేం లేదు. ఒకరోజు చెప్పులు లేకుండా నడిచాను. చాలా ప్రశాంతగా అనిపించింది. నాకు నచ్చింది కూడా. చెప్పులు లేకుంగా నడవడం ఆరోగ్యానికి కూడా మంచింది. అందుకు లైఫ్‌లాంగ్ చెప్పులు వేసుకోకూడదని నిర్ణయించుకున్నా అంటూ విజయ్ తెలిపాడు.



## నేను మోడీ పాత్రలో నటించడమా

**ఛాన్స్ లేదన్న నటుడు సత్యరాజ్**



తమిళ సీనియర్ నటుడు బాహుబలి ఫేమ్ కట్టప్ప సత్యరాజ్ పొలిటికల్ బయోపిక్ చేయనున్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. భారత ప్రధాని నరేంద్ర మోదీ జీవితంపై ఓ బయోపిక్ రాబోతుండగా.. ఈ బయోపిక్‌లో సత్యరాజ్ మోదీ పాత్ర పోషించనున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తలపై సత్యరాజ్ ఇటీవలే స్పష్టత ఇచ్చాడు. నరేంద్ర మోదీ బయోపిక్‌లో నేను నటించనున్నట్లు వస్తున్న వార్తలు అబద్ధమని తెలిపాడు. నా ఐడియాలజీ.. మోడీ ఐడియాలజీ వేరని.. ద్రావిడ ఉద్యమ పితామహుడు పెరియార్‌ను ఆరాధించే నేను మోదీ బయోపిక్‌లో నటిస్తారని ఎలా అనుకున్నారు అంటూ సత్యరాజ్ చెప్పుకోచ్చాడు. దీంతో ఈ వివాదం ముగిసిపోయింది. అయితే తాజాగా ఓ మూవీ ఈవెంట్‌లో పాల్గోన్న సత్యరాజ్ నరేంద్ర మోడీ పాత్రలో నటించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపాడు. తమిళ నటుడు విజయ్ ఆంటోని హీరోగా నటిస్తున్న చిత్రం మళై పిడిక్కత మనితాన్ . ఈ సినిమా టీజర్ ఈవెంట్‌లో పాల్గోన్న సత్యరాజ్ మోడీ బయోపిక్‌పై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. సత్యరాజ్ మాట్లాడుతూ.. మోదీ పాత్రలో నటించడానికి నన్ను ఎవరూ సంప్రదించలేదు. నిజంను నిజాయితీగా చూపించే నా మిత్రుడు దివంగత దర్శకుడు మణివణ్ణన్ మోడీ బయోపిక్‌కు దర్శకత్వం వహించినట్లయితే నేను ఈ సినిమాలో నటించి ఉండవచ్చు. ఇప్పుడు అతను లేదు కాబట్టి 'వెట్రి మారన్' కానీ లేదా పా.రజిత్ కానీ మరి సెల్వరాజ్లాంటి దర్శకులు ఈ బయోపిక్‌కి దర్శకత్వం వహిస్తే ఇందులో నటిస్తా అంటూ సత్యరాజ్ వ్యంగంగా సమాధానమిచ్చాడు.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com